



తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక






•సంపుటి : 4 •సంచిక : 196 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ మంగళవారం 13 ఆగస్టు 2024 •పేజీలు : 11 •వెల : 6/-


# సుప్రీంకోర్టులోనూ పాయే.. కవితకు ఇక బెయిల్ రానట్టేనా..?






**అక్షరవిజేత తెలంగాణ :** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు తాజాగానూ ఊరట దక్కలేదు. మార్చి 15న ఆమెను ఎన్‌ఫోర్సుమెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఆమె ఢిల్లీలోని తీహార్ జైలులోనే ఉన్నారు. పలుమార్లు బెయిల్ కోసం దరఖాస్తు చేసినా కోర్టు నిర్ద్వంద్వంగా తిరస్కరించింది.

కాగా ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఇప్పటికే ఈడీ ఏడు చార్జిషీట్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు కవిత బెయిల్ పిటిషన్ ను ఢిల్లీ హైకోర్టు పలుమార్లు తోసిపుచ్చింది.

ఢిల్లీ మద్యం కేసులో తనపై నమోదైన మనీలాండరింగ్ కేసును సవాల్ చేస్తూ కవిత సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. తనకు బెయిల్ ఇవ్వాలని కోరారు. మార్చి 15న ఆమె అరెస్టు కాగా మార్చి 26 నుంచి ఢిల్లీలోని తీహార్ జైలులోనే ఉన్నారు.

కవితపై ఈడీ కేసులతో పాటు సీబీఐ కూడా అవినీతి ఆరోపణలపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. దీంతో కవిత ఈడీ కేసు, సీబీఐ కేసులను ఎదుర్కొంటున్నారు. బెయిల్ కోసం కోర్టు దరఖాస్తు చేసుకున్న ప్రతిసారీ ఈడీ, సీబీఐలు గట్టి వాదనలు వినిపించి కవితకు బెయిల్ రాకుండా అడ్డుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఆమెకు మరోసారి నిరాశ తప్పలేదు.

కాగా ఢిల్లీ మద్యం కేసులో వైసీపీ ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి కుమారుడు మాగుంట రాఘవ, మరో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి అల్లుడు సోదరుడు శరత్ చంద్రారెడ్డి ప్రస్తుతం బెయిల్ పై ఉన్న సంగతి తెలిసిందే.

అయితే మద్యం వ్యవహారంలో ఈడీ, సీబీఐ కేసుల్లో ఎమ్మెల్సీ కవితకు మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టు తిరస్కరించింది. ప్రతివాదుల వాదనలు వినకుండా మధ్యంతర ఉపశమనం కల్పించలేమని తేల్చిచెప్పింది.

ఈ నేపథ్యంలో ప్రతివాదులుగా ఉన్న దర్యాప్తు సంస్థలు ఈడీ, సీబీఐలకు అత్యున్నత న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. తమ పిటిషన్ పై వెంటనే విచారణ చేపట్టాలని కవిత తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ న్యాయస్థానాన్ని కోరారు. అయితే ఆగస్టు 20న విచారిస్తామని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ ధర్మాసనం స్పష్టం చేసింది.

ఐదు నెలల నుంచి కవిత జైలులో ఉన్నారని.. ఆమె తరపు న్యాయవాది ముకుల్ రోహత్గీ తెలిపారు. 463 మంది సాక్షులను దర్యాప్తు సంస్థలు విచారించాయన్నారు. మద్యం కుంభకోణంలో ఆమె పాత్ర ఏమీ లేదన్నారు. అందువల్ల ఆమెకు బెయిల్ ఇవ్వాలని కోరారు. ఇదే కేసులో నిందితులుగా ఉన్నవారికి బెయిల్ ఇచ్చారని ఆయన కోర్టు దృష్టికి తెచ్చారు. అయినప్పటికీ కోర్టు ఆయన వాదనలను తిరస్కరించింది. ఆగస్టు 20న విచారిస్తామని స్పష్టం చేసింది.

# కావాలంటే ఉరి తీయండి..

## కోల్‌కతా రేప్ నిందితుడు



**అక్షరవిజేత కోల్‌కతా:** కోల్‌కతాలోని ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీకి చెందిన 31 ఏళ్ల డాక్టర్‌ను సంజయ్ రాయ్ అనే వ్యక్తి రేప్ చేస మర్డర్ చేశాడు. ఈ ఘటన దేశవ్యాప్తంగా సంచలనం రేపిన విషయం తెలిసిందే. అయితే ఆ వ్యక్తి ఆస్పత్రి ఉద్యోగి కాదు అని తెలిసింది. కానీ క్యాంపస్ బిల్డింగ్ వద్ద రెగ్యులర్‌గా కనిపించేవాడు. కోల్‌కతా పోలీసు విభాగంలో సివిల్ వాలెంటీర్‌గా చేశాడు. ఆ కాంట్రాక్టు ఉద్యోగికి నెల 12 వేల జీతం. ట్రాఫిక్, డిజాస్టర్ మేనేజ్మెంట్ లో వాలంటీర్‌గా చేశాడు. 2019లో అతను డిజాస్టర్ మేనేజ్మెంట్‌లో వాలంటీర్‌గా చేరాడు. ఆ తర్వాత పోలీసు వెల్ఫేర్ సెల్‌కు బదిలీ అయ్యాడు. ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీ వద్ద ఉన్న పోలీసు ఔట్‌పోస్టులో చేశాడు. ఆస్పత్రిలోని అన్ని శాఖలకు అతనికి యాక్సిస్ ఉన్నది. ఎవరైనా దూరం నుంచి పేషంట్లు వస్తే, వాళ్లకు అడ్మిషన్ ఇప్పించడం, బంధువుల కు బెడ్ ఇప్పించే దందాకు పాల్పడ్డాడు.

రెగ్యులర్ పోలీసు కాకపోయినా.. సంజయ్ రాయ్ మాత్రం తనకు ఉన్న కాంటాక్టులతో పోలీసు బరాకుల్లో ఉండేవాడు. కోల్‌కతా పోలీసు అని రాసి ఉన్న టీషర్ట్ వేసుకునేవాడు. అతనికి బైక్‌పై కూడా కేపీ ట్యాగ్ ఉండేది. కోల్‌కతా పోలీసు వ్యక్తిగా అతను పరిచయం చేసుకునేవాడు. నిజంగానే ఇతను పోలీసేమో అని చాలా మంది అనుకునేవారట.

మహిళా డాక్టర్ రేప్, మర్డర్ కేసులో విచారణ వేగంగా జరుగుతున్నది. పోలీసులు ప్రశ్నించడం మొదలుపెట్టగానే, అతను క్రైంను అంగీకరించినట్లు తెలుస్తోంది. అతను ఏ మాత్రం పశ్చాతాపాన్ని చూపలేదు. కావాలంటే ఉరి తీసుకోండి అంటూ పేర్కొన్నాడట. నిందితుడి మొబైల్ ఫోన్‌లో మొత్తం పోర్న్ వీడియోలే ఉన్నాయి.

ఆస్పత్రి పరిసరాల్లో సీసీటీవీ కెమెరాల ఆధారంగా రాయ్‌ను అరెస్టు చేశారు. శుక్రవారం ఉదయం 4 గంటలకు అతను ఎమర్జెన్సీ బిల్డింగ్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. కొన్ని గంటల తర్వాత లేడీ డాక్టర్ డెడ్‌బాడీని అక్కడే గుర్తించారు. అయితే బాధితురాలి బాడీ వద్ద ఉన్న బ్లూటూత్ హెడ్‌సెట్ కీలక ఆధారంగా నిలిచింది. బిల్డింగ్‌లోకి ఎంటర్ అవుతున్న సమయంలో.. రాయ్ మెడకు హెడ్‌సెట్ ఉన్నట్లు గుర్తించారు. అతను వెళ్లిపోతున్న సమయంలో ఆ హెడ్‌సెట్ లేదు. డెడ్‌బాడీ వద్ద ఉన్న హెడ్‌సెట్.. నిందితుడి హెడ్‌సెట్‌తో పెయిర్ అయ్యింది.

మర్డర్ తర్వాత ఇంటికి వెళ్లిన రాయ్.. ఆధారాలు దొరక్కుండా ఉండేందుకు దుస్తులను వాష్ చేసుకున్నాడు. కానీ అతని షూపై మాత్రం రక్తపు మరకలను గుర్తించారు. ఆగస్టు 23వ తేదీ వరకు అతన్ని రిమాండ్‌లో ఉంచారు.

# దేశంలోనే టాప్ ఇంజినీరింగ్ కాలేజీగా ఐఐటీ మద్రాస్..!




**అక్షరవిజేత ఢిల్లీ :** దేశంలోనే టాప్ ఇంజినీరింగ్ కాలేజీగా ఐఐటీ మద్రాస్ నిలిచింది. దేశవ్యాప్తంగా ఆసక్తిగా ఎదురుచూస్తున్న నేషనల్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్స్ ఫ్రేమ్‌వర్క్ ర్యాంకింగ్స్ 9వ ఎడిషన్ వివరాలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ సోమవారం ప్రకటించారు. ఈ ర్యాంకింగ్స్‌ను వివిధ ప్రమాణాల ఆధారంగా దేశంలోని ఉన్నత విద్యాసంస్థలను మూల్యాంకనం చేసి.. ర్యాంక్స్‌ను ఇస్తుంది. ఐఐటీ మద్రాస్ ఇన్‌స్టిట్యూషనల్ ర్యాంకింగ్స్ ఫ్రేమ్‌వర్క్ ర్యాంకింగ్స్-2024లో అగ్రస్థానంలో నిలిచింది.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ బెంగళూరు ర్యాంకింగ్ 2024 రీసెర్చ్ విభాగంలో రెండోస్థానంలో నిలిచింది. ఎప్పటిలాగే ఐఐటీలు ర్యాంకింగ్స్‌లో ఇంజినీరింగ్ విభాగంలో టాప్ ప్లేస్‌లో నిలిచాయి. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన కార్యక్రమంలో ర్యాంకింగ్స్‌ను కేంద్రమంత్రి విడుదల చేశారు. ఈ ఏడాది మెడికల్ విభాగంలో ఢిల్లీ ఎయిమ్స్ అగ్రస్థానంలో నిలిచింది. ఈ ఏడాది కళాశాల విభాగంలో హిందూ కళాశాల అగ్రస్థానంలో నిలిచింది. మేనేజ్‌మెంట్ విభాగంలో ఐఐఎం అహ్మదాబాద్ అగ్రస్థానంలో నిలిచింది. ఐఐఎస్‌సీ బెంగళూరు ఉత్తమ విశ్వవిద్యాలయంగా, ఐఐటీ మ్రదాస్ ఉత్తమ ఇంజినీరింగ్ విద్యాసంస్థగా ఎంపికైంది.

### ఇంజినీరింగ్‌లో టాప్ ఇన్‌స్టిట్యూషన్స్..

ఐఐటీ, మద్రాస్
ఐఐటీ, ఢిల్లీ
బాంబే, ఐఐటీ
కాన్పూర్, ఐఐటీ
ఖరగ్‌పూర్, ఐఐటీ
రూర్కీ, ఐఐటీ
గౌహతి ఐఐటీ
హైదరాబాద్, ఎన్‌ఐటీ
తిరుచిరాపల్లి, ఐఐటీ
బీహెచ్‌యూ, వారణాసి

### టాప్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్స్

ఐఐఎం, అహ్మదాబాద్
ఐఐఎం, బెంగళూరు
ఐఐఎం, కోజికోడ్
ఐఐటీ, ఢిల్లీ
ఐఐఎం, కలకత్తా
ఐఐఎం, ముంబయి
ఐఐఎం, లక్నో
ఐఐఎం, ఇండోర్
ఎక్స్‌ఎల్‌ఆర్‌ఐ, జంషెడ్‌పూర్
ఐఐటీ, బాంబే

### యూనివర్సిటీ కేటగిరీలో టాప్ ఇన్‌స్టిట్యూట్‌లు

IISc , బెంగళూరు
జేఎన్‌యూ, న్యూఢిల్లీ
జేఎంఐ, న్యూఢిల్లీ
మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, మణిపాల్
బీహెచ్, వారణాసి
ఢిల్లీ యూనివర్సిటీ
అమృత విశ్వ విద్యాపీఠం, కోయంబత్తూరు
ఏఎంయూ, అలీగఢ్
జాదవ్‌పూర్ యూనివర్సిటీ, కోల్‌కతా
విట్, వెల్లూర్

### ఉత్తమ లా కాలేజీలు

నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ, బెంగళూరు
నేషనల్ లా యూనివర్సిటీ, ఢిల్లీ
నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లా, హైదరాబాద్
పశ్చిమ బెంగాల్ నేషనల్ యూనివర్శిటీ ఆఫ్ జురిడికల్ సైన్సెస్, కోల్‌కతా
సింబయాసిస్ లా స్కూల్, పూణే
ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్ కేటగిరీ టాప్ ఇన్‌స్టిట్యూట్స్
ఐఐటీ, రూర్కీ
ఐఐటీ, ఖరగ్‌పూర్
నిట్, కాలికట్
ఐఐఈఎస్‌టీ, శిబ్పూర్
స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్, న్యూఢిల్లీ

# ఫైలేరియా వ్యాధి నుండి విముక్తి కలిగించాలి : బైండ్ల కుమార్



**అక్షర విజేత పటాన్చెరువు :** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పరిధిలో అంబేద్కర్ కాలనీ హరిజన్ చేరి ప్రాథమిక పాఠశాలలోజాతీయ ఫైలేరియా మరియు నులిపురుగుల నిర్మాణ ఉచిత మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్ మాజీ జిహెచ్ఎంసి వార్డ్ కమిటీ మెంబర్ బైండ్ల రేణుక కుమార్ పాల్గొనడం జరిగింది, అనంతరం వారు మాట్లాడుతూ ఈ వ్యాధి వు చిరీ రియా బాం క్రే ఫ్టై అనే సూక్ష్మ క్రిమి ద్వారా వస్తుంది ఇంటి పరిసరాలలో ఉన్న మురుగు నీటిలో గుడ్లు పెట్టి వృద్ధి చెందే క్యూలెక్స్ దోమ ద్వారా ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందుతుంది కాబట్టి ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలలో శుభ్రంగా ఉంచుకోవాలీ, ఈ వ్యాధి లక్షణాలు తరచూ వచ్చేజ్వరం విరోచనాలు పైడా సోయి లింప్ ప్రసరణ ఆగిపోయి కాళ్లు చేతులు వాపు రావడం మరియు చర్మం పై పుండ్లు నీరు కారడం దురద పెట్టడం చర్మం పై పుండ్లు గజ్జల్లో చంకల్లో బిళ్ళలు లాంటి లక్షణాలు కనిపిస్తా ఉంటాయి ఒకవేళ ఈ వ్యాధి వస్తే కోలుకోవడం చాలా కష్టం కాబట్టి ప్రజలందరూ ప్రభుత్వం ఇచ్చే డి ఈ సి హల్బెండజోల్ మరియు ఐవార్ మెక్టిన్ సూక్ష్మ ఫలేరియాను నశింప చేస్తుంది ఈ మూడింటిని కలిపి ఇవ్వడం ద్వారా పెరిగిన క్రిముల మీద ప్రభావం ఉంటుంది సంక్రమిత వ్యక్తితో రోగా అభివృద్ధిని నిరోధించేందుకు రానున్న పరాన్న జీవులను నశింపచేస్తాయి కాబట్టి ప్రతి ఒక్కరు ఈ ఒక్క మాత్రలను తీసుకోవాలని వారు కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు వైద్య సిబ్బంది పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి

## –అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

**అక్షర విజేత పటాన్చెరువు :** కాలనీలలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అధికారులను ఆదేశించారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని నరేంద్ర కాలనీలో రహదారులను,పిఎన్ఆర్ కాలనీ, సాయి అంబికా కాలనీలలో చేపడుతున్న మంచినీటి పైపులైన్లు, పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని సూచించారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు అయినప్పుడే వాటికి సార్ధకత చేకూరుతుందని అన్నారు. మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, హెచ్ఎండబ్ల్యూఎస్ డీజిఎం చంద్రశేఖర్, కౌన్సిలర్ కృష్ణ, అమీన్పూర్ మున్సిపల్ AE ప్రవీణ్,కొ అప్షన్ సభ్యులు తలారి రాములు, సీనియర్



నాయకులు కొల్లూరు యాదగిరి,కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ పూర్తి చేస్తాం

## –నీటి పారు దాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**అక్షరవిజేత,దేవరకొండ :** దేవరకొండనియోజక వర్గంలో డిండి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి వర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహచర ఎమ్మెల్యే కోమటీ రెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

దేవరకొండ నియోజక వర్గంలో సాగునీటి పెండింగ్లో ఉన్న ఎస్ ఎల్ బీసీ టన్నెల్ పనులను నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు అన్నారు అదే విధంగా డిండి ఎత్తిపోతల పనులను త్వరలో పూర్తి చేసి రైతాంగాన్ని సాగునీటి అందిస్తాం.

డిండి లిప్టు ఇరిగేషన్ పథకం ద్వారా మూడున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించడానికి ముందుకు వెళ్తున్నాం అన్నారు.

దేవరకొండ నియోజకవర్గంలో మంజూరై ఉన్న అంబా భవాని, కంబాలపల్లి



లిప్టు ఇరిగేషన్ పథకాలను పూర్తి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ ఆపద సమయాలలో అండాగా నిలుస్తుంది

## –ఊట్కూరి వేమన్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షలు



**అక్షర విజేత, కొండమల్లేపల్లి. :** కొండమల్లేపల్లి మండలంలోని గుర్రపుతండ గ్రామపంచాయతీ పరిధిలోని పన్ని తండకు చెందిన రామావత్ వినోద్ కు రూ.12,000 సీఎం సహాయ నిధి నుంచి మంజూరు అయిన చెక్కును గుర్రపు తండా యువ నాయకులు రామావత్ సేవ నాయక్ తో కలిసి పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఉట్కూరి వేమన్ రెడ్డి మాట్లాడుతుపేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేయడం జరిగింది అని ఆయన గుర్తు చేశారు.సీఎం సహాయ నిధి పేద ప్రజల జీవితాలకువెలుగులునింపుతుంది అన్ని అన్నారు.మానవతా దృక్పథంతో దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ నియోజకవర్గంలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సీఎం సహాయ నిధి నుంచి ఆర్దిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని అన్నారు.వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆసరాగా నిలుస్తుంది,బాధితులు అవసరమైన సమయంలలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగపర్చుకొవాలి అని ఆయన అన్నారు.

# ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** ప్రజల నుండి వచ్చిన ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎపటికప్పుడు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.

సోమవారం కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజా వాణి కార్యక్రమమ లో జిల్లా కలెక్టర్ పాల్గొని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సుమారు 150 ప్రజా పిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన ప్రజా పిర్యాదులను సంబంధిత అధికారులు సత్వరమే ప్రరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ధరణి, భూ సర్వే , ఆసరా పెన్షన్ ల కు సంబంధించిన దరకస్తులు ఎక్కువగా వచ్చాయని తెలిపారు. వివిధ మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన పిర్యాదులను పరిశీలించారు. ప్రజా వాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ , ఇంచార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్ . ఆర్డిఓ వాసు చంద్ర .జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి





**అక్షర విజేత కృష్ణ :** క్రిష్ణ మండలం టై రోడ్ చెక్ పోస్ట్ రాష్ట్ర సరిహద్దులో కృష్ణ బ్రిడ్జి వద్ద రాజీవ్ సద్భావన యాత్ర జ్యోతిని మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి కర్ణాటక కాంగ్రెస్ నాయకుడు దోరైస్వామి నుండి అందుకొని బైక్ ర్యాలీ నీ ప్రారంబించారు రాజీవ్ గాంధీ గారి 80వ జయంతి. పురస్కరించుకొని తమిళనాడులో రాజీవ్ గాంధీ గారిని హత్యచేసిన పెరంబదూర్ నుండి ప్రారంభమైన జ్యోతి యాత్ర దేశ రాజధాని ఢిల్లీ వీర్ భూమికి చేరుతుంది తెలంగాణ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ నుండి మొదలైన బైక్ ర్యాలీ మగనూర్, మక్తల్ టౌన్, ఉట్కూర్ మీదుగా సింగారం చౌరస్తా వరకు సాగింది ఈ ర్యాలీ యాత్రలో వందలాదిమంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యువకులు తమతమ ద్విచక్ర వాహనాలతో ర్యాలీని కొనసాగించారు అంతకు ముందు మక్తల్ చౌరస్తా కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశం అభివృద్ధి చెందాలంటే టెక్నికల్ గా పారిశ్రామికంగా. నూతన విధానాన్ని ప్రవేశపెట్టి ఐటీ రంగంతో భారత దేశాని అభివృద్ధి కొరకై కృషి చేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ గారు అని కంప్యూటర్ యుగం ఉన్నంత వరకు ఆయన పేరు దేశంలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు రాహుల్ గాంధీ జోడు పాదయాత్ర రాజీవ్ సద్భావన యాత్ర మక్తల్ నియోజకవర్గంలో ప్రారంభం అవ్వడం ఎంతో అదృష్టం అని , దేశంలో అన్ని వర్గాల వారు సోదర భావంతో మెలుగుతూపార్టీలకు అతీతంగా, సెక్యులర్ భావాలతో పాటుపడాలన్న ఉద్దేశం రాజీవ్ సద్భావన యాత్ర అని అన్నారు బంగ్లాదేశ్ లో హిందువుల అణచివేతకు,దౌర్జన్యాలకు గురవవుతున్నారని, ఖండించిన మొట్టమొదటి వ్యక్తి రాహుల్ గాంధీ గారు అని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇదేనా స్వచ్ఛదనం - పచ్చదనం..!

- గ్రామాల్లో మూసుకుపోయిన మురుగు కాలువలు

- ఎక్కడి చెత్త అక్కడే - అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమిదే..





**అక్షర విజేత,మానకొండూరు:** గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా తయారైంది. రోడ్డు పక్కనే చెత్తా చెదారం వేయడంతో ఈగలు, దోమలు, విజృంభిస్తున్నాయి. అసలే వర్షాకాలం.. ఆపై సీజనల్ వ్యాధులు ప్రబలడంతో గ్రామాల్లోని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి మురుగు కాలువల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం ఊసే కనిపించడం లేదు. ఇళ్ల మధ్య నుండే పారుతున్న మురుగు నీరు గ్రామ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది చూసి చూడనట్లు వదిలేయడం గమనార్హం. దీంతో అటు స్వచ్ఛదనం.. ఇటు పచ్చదనం పెంపొందించడంలో అధికారులు విఫల మైనట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో స్వచ్ఛతతో పాటు పచ్చదనాన్ని పెంపొందించాలని ప్రజలు కోరుతున్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



**అక్షర విజేత, గోపాలపురం,:** .తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు చెన్నైలోని కొంగర శ్రీనివాసరావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఎమ్మెల్యే తో పాటుగా గోపాలపురం నియోజకవర్గంలోని తెలుగుదేశం నాయకులు ముళ్ళపూడి దొరైజి చౌదరి తదితరులు ఉన్నారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం వర్ధంతి



**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ.** మరికల్ మండల కేంద్రంలో స్థానిక ఇందిరాగాంధీ చౌరస్తా దగ్గర జడ్చర్ల మాజీ శాసనసభ్యులు ఎర్ర సత్యం 29వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఎర్ర సత్యం అమర ఐ అంటూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులతో పాటు ముదిరాజ్ సంఘం నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్ర సత్యం చిత్రపటానికి పూజా కార్యక్రమం నిర్వహించారు

**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ.** ఈ సందర్భంగా శ్రీ. నీరటి. నర్సిములు నాయుడు ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ఎర్ర సత్యమన్న పాలమూరు జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ పేదల పాలిట పెన్నిటై అందరూ అన్న అని పిలుచుకొనే అన్న ఎర్ర సత్యం అన్న అని కొనియాడారు ఆయన సేవలు చిరస్మరీయం అని తెలిపారు.ఈ కార్క్రమంలో గౌని శ్రీనివాసులు మాజీ ఎంపిటిసి, చందా చిన్న బాల్ నరసింహులు ఎఫ్ సి ఎస్ ఉపాధ్యక్షులు ధన్వాడ,మాజీ అధ్యక్షులు నీరటి రామచందర్ నీరటి నారాయణ, జట్రం లక్ష్మయ్య గౌడ్ నీరటి శివకుమార్, బాల్ చందర్, వడ్ల శాంతి కుమార్, బాలరాజ్, ఇప్పుడు పులి మామిడి రాములు హుషేనప్ప, టప్ప వెంకటేష్, నీరటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైల క్షేత్రానికి నాగాభరణం విరాళం



**అక్షరవిజేత,శ్రీశైలం :** శ్రీశైల మహాక్షేత్రానికి ఒంగోలుకు చెందిన టి.శ్రీనివాసరావు సోమవారం వెండి నాగభరణాన్ని విరాళంగా సమర్పించారు.
అమ్మవారి ఆలయప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో దాతలు వీటిని వేదపండితులు గంటి రాధకృష్ణ అవధాని, అమ్మవారి ఆలయం ఇన్స్పెక్టర్ కె. మల్లికార్జున, గుమాస్తా ఎం. సావిత్రికి అందజేశారు.ఈ నాగాభరణం బరువు 3 కేజీల 150 గ్రాములు,అనంతరం వీరికి తగు రశీదును అందజేసి వేదాశీర్వచనముతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రాలను, ప్రసాదాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పలువురు అర్చకస్వాములు, వేదపండితులు పాల్గొన్నారు.

# మరికల్ ప్రభుత్వ ఆసుపత్రికి రెగ్యులర్ డాక్టర్లను నియమించి ఆస్పత్రిని 30 పడకల ఆసుపత్రిగా మార్చాలి

**-పివై ఎల్ జిల్లా కార్యదర్శి ప్రతాప్ POW జిల్లా కార్యదర్శి సౌజన్య**

**-ప్రభుత్వం స్పందించకుంటే ప్రగతిశీల యువజన సంఘం పి ఓ డబ్ల్యు సంఘా ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం**

**-ముఖ్యమంత్రి స్పందించి మరికెల్ ప్రభుత్వ ఆసుపత్రికి డాక్టర్లు ను నియమిచాలని ప్రజల ఆవేదన**



**అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ.** : నారాయణపేట జిల్లాలో మరికల్ మండల కేంద్రం లో గల ప్రభుత్వ ఆసుపత్రి నీ ప్రజలకు వైద్యం అందించాలని ఆసుపత్రి భవనం నిర్మాణం చేస్తే తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఇక్కడ కనీసం ఒక రెగ్యులర్ డాక్టర్ కూడా లేకపోవడం దారుణం. మరికల్ అంటేనే చుట్టుపక్కల దాదాపు 40 గ్రామాల ప్రజలు వైద్యం కోసం ఇక్కడికి వస్తుంటారు. రోడ్డు ప్రమాదాలు నిత్యం జరుగుతూ ఉంటాయి ఎమర్జెన్సీగా హాస్పిటల్ కి వెళ్తే అక్కడ ఒక డాక్టర్ కూడా ట్రీట్మెంట్ చేయడానికి ఉండలేని పరిస్థితి ఇక్కడ ఉంది ఉన్న ఒక్క డాక్టర్ను జిల్లా కేంద్రానికి ప్రమోషన్ పేరుతో తీసుకెళ్లడంతో ఇన్చార్జిగా ఒక డాక్టర తో ఆస్పత్రిని నడపడం అంటే ప్రజల ప్రాణాలతో చెలగాటమే అని అన్నారు. సమయానికి ఆ డాక్టర్ కూడా లేకపోవడంతో రెఫర్ పేర్లతో ప్రైవేట్ హాస్పిటల్ వెళ్లి ప్రజలు లక్షల్లో ఖర్చులు చేసుకునే పరిస్థితి ఉంది అసలే వర్షాకాలం సీజన్ అంటువ్యాధులు ప్రబలించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జిల్లాలోని ఎమ్మెల్యేలు స్పందించి మరికల్ ప్రభుత్వ ఆసుపత్రి లో 30 పడకల ఆసుపత్రి గా మార్చి చుట్టుపక్కల ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యం అందించాలి అలాగే రెగ్యులర్ ఇద్దరు డ్యూటీ డాక్టర్లను నియమించాలి పూర్తిస్థాయిలో స్టాప్ నియమించాలి డిమాండ్ చేశారు.లేకపోతే ప్రగతిశీల యువజన సంఘం పి ఓ డబ్ల్యు ప్రగతిల మహిళా సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ప్రభుత్వానికి కలెక్టర్ కి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు ఈశ్వర్ పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు. సలీమ్ పిడబ్ల్యూఎల్ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి . జిల్లా నాయకులు కార్యవర్గ సభ్యురాలు మాజీ (ఎంపీటీసీ). సునీత. పియల్వవి జిల్లా జిల్లా కార్యవర్గ సభ్యులు తిరుమలేష్ శ్రీకాంత్ మున్నా పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలి



**-జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** : అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు.
సోమవారము జిల్లా సమాఖ్య భవనం లో జిల్లా సమాఖ్య అధ్యక్షుల తో ఏర్పాటు చేసిన సమావేశం పాల్గొని జిల్లా లో అన్ని మండలాల వారిగా వారి పరిదిలో ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిదులను దుర్వినియోగం కాకుండా పిల్లలకు ఉపయోగ పడేవిధంగా పనులు చేయి0చాలని ఆదేశించారు. మండలం వారిగా మండల సమాఖ్య సమావేశాలు ఏర్పాటు చేయాలని మండల సమాఖ్య అధ్యక్షులకు ఆదేశించారు. ఒక్కొక్కరికి ఎన్ని స్కూల్స్ ఉన్నాయి , ఇప్పటి వరకు ఎంత బడ్జెట్ మంజూరు అయినది, మీ బడ్జెట్ ను బట్టి ఎన్ని స్కూల్స్ లో ఎన్ని రూమ్ లలో పనులు పూర్తి చేశారని, మండలం వారిగా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి స్కూల్ వారిగా త్రాగునీరు, టై లెట్స్ , లైట్స్, ఫ్యాన్స్ ,మైనర్ మేజరు రిపేరీ కు అయిన కర్చుల వివరాలు సబ్మిట్ చేయాలన్నారు.
మహిళా అభివృద్ధి పై ద్రుష్టి సారించాలని అన్నారు. గ్రామీణాభివృద్ధి సౌజన్యం తో స్కూల్ (యూని ఫార్మ్ ) దుస్తు ల తయారి లో నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా తయారు చేసి విద్యార్థిని విద్యార్థులకు అందజేయాలని ఆదేశించారు.
ఈ సందర్బంగా స్కూల్స్ కు అందజేయాల్సిన లైట్స్ ను, ఫ్యాన్ లను పరిశీలించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఎ శ్రీనివాస్ , అడిషనల్ డి ఆర్ డి ఓ సరోజ , జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు అలివేలు, ఐ కే పి సమాఖ్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన మున్నూరు కాపు అధ్యక్షుని ఎన్నిక



**అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద గ్రామ నూతన మున్నూరు కాపు అధ్యక్షునిగా సాయిని అశోక్ ను ఏకగ్రీవంగా మున్నూరు కాపు సంఘం నాయకులు ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పోతుల అనిల్, అవార్ లక్ష్మణ్ ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా చిన్నాబ్ సచిన్, కోశాధికారి నారం లింగురాం, సంయుక్త కార్యదర్శులుగా కర్క అశోక్, బొల్లి సాహదేవ్, హాజీ హన్మండ్లు ఎన్నికయ్యారు. సలహాదారులుగా కొంద్ర సుభాష్, బాస బాలు,సాయిని అశోక్, కొంద్ర బాలకృష్ణ,చింతల్ హన్మండ్లు ఎన్నుకున్నారు.యూత్ అధ్యక్షునిగా హాజి శివ ను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి, మున్నూరు కాపుల అభివృద్ధి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సోపాన్ సార్, నాల్చర్ రాజు, మున్నూరు కాపు మండల అధ్యక్షులు గడ్డం అరవింద్ సార్, మాజీ అధ్యక్షులు బొమ్మల లక్ష్మణ్, దెర్పల్ గంగాధర్ మున్నూరు కాపు సంఘం పెద్ద కాపులు,నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పాలన మారిన అవినీతి తగ్గడం లేదు..!

**-దారి మళ్లిస్తున్న జనరల్ ఫండ్స్.**

**-అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో కలెక్టర్ ఫిర్యాదు.**



అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. వనపర్తి పురపాలక సంఘం పాలకవర్గం మారిన అవినీతి తగ్గడం లేదని అఖిలపక్ష ఐక్యవేదిక సతీష్ యాదవ్ సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా వారు ప్రజలు కట్టిన జనరల్ పన్నును పన్నును దారి మళ్లించి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు జనరల్ ఫండ్స్ జమ చేస్తారు కానీ అలాంటి ఫండ్స్ ఇతరుల అవసరాలకు తాగునీటి అత్యవసర పరిస్థితులు ఉపయోగించుకోవాలి కానీ వనపర్తి మున్సిపాలిటీలో మాత్రం దారి మళ్లించి అక్రమాలకు పాల్పడుతున్నట్లు గుర్తించామని సతీష్ యాదవ్ అన్నారు తక్షణమే అవినీతిని అరికట్టాలని జిల్లా కలెక్టర్కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశామని అన్నారు. మున్సిపల్ కార్మికులు మిషన్ భగీరథ కార్మికులు పనిచేయడం మున్సిపల్ కార్మికులను మిషన్ భగీరథ నీటి సరఫరాకు వాడు చట్ట విరుద్ధమని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పాలకవర్గం మున్సిపల్ కమిషనర్

సొంత పనుల కోసం మున్సిపల్ కార్మికులను వెట్టిచాకిరి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అలాగా అలాగే మున్సిపల్ నిధులను మిషన్ భగీరథ సంబంధించిన ఇద్దరికీ 10 లక్షలు కేటాయించడం చర్చ ప్రకారం సరైనదేనా అని ప్రశ్నించారు మున్సిపల్ పాలకులు నిర్లక్ష్యంతో ప్రజల సొమ్మును కొల్లగొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు మంచినీటి సరఫరా కోసం ట్యాంకర్లకు లక్షల బిల్లు చేసుకోవడం అవినీతికి నిదర్శనమని పైపులైన్ లీకేజీల పేరుతో అన్నారు 15 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి పెట్టి లక్షల రూపాయలు కొల్లగొడుతున్నారని అన్నారు మున్సిపాలిటీలో పాలకవర్గం మారిన అవినీతి చేయడం మారటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు దొరికిన కాడికి దోచుక తింటున్నారని అన్నారు

ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి అక్రమాలను కట్టడిచేయాలని ఈ సందర్భంగా కోరారు.

# బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడికి విద్యార్థులు తండావాసుల కన్నీటి వీడ్కోలు

**- వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఉపాధ్యాయుడిపై పూల వర్షం కురిపించిన పూర్వ విద్యార్థులు తండావాసులు**

**- సార్ సేవలను జీవితాంతం గుర్తు పెట్టుకుంటాం**

**-జీన్య తండా వాసులు పూర్వ విద్యార్థులు - 12 సంవత్సరాల అనుబంధం జీన్య తండా తో**

**- విద్యార్థుల ఎదుగుదల ఉపాధ్యాయునికి వెలకట్టలేని ఆనందం**







అక్షర విజేత మరిపెడ:- మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని వీరారం గ్రామపంచాయతీ జీన్య తండా ప్రాథమిక పాఠశాలలో గత 12 సంవత్సరాలు ఉపాధ్యాయునిగా ఎనలేని సేవలను అందించిన కుమార్ సార్ ను జీన్య తండా పూర్వ విద్యార్థులు,విద్యార్థులు, తండావాసులు,యువకులు యూత్ అసోసియేషన్ తరపున వర్షాన్ని సైతం లెక్క చేయకుండా వర్షంలోనే తడుస్తూ ఉపాధ్యాయుని తండా నుండి పాఠశాల వరకు పూల వర్షం కురిపించారు.బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు కుమార్ సార్ సైతం తండావాసులు చూపిస్తున్న ప్రేమను చూసి మంత్రముగ్ధుడయ్యారు.పూర్వ విద్యార్థులు,తండావాసులు సాలువలు కప్పి,పూలమాలతో సన్మానించి కేక్ కట్ చేసి జ్ఞాపకంగా బహుమతులు అందజేశారు.

**పూర్వ విద్యార్థులు యువకులు మాట్లాడుతూ**

జీన్య తండా ప్రాథమిక పాఠశాల తో కుమార్ సార్ కు 12 సంవత్సరాల విడదీయరాని అనుబంధం జీన్య తండా ప్రజలతో ఏర్పడిందని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు,తండావాసులతో మమేకంగా ఆప్యాయంగా కలిసిమెలిసి ఉండేవారని, తండాలోని కుటుంబాలో ఒక సభ్యునిగా కలిసిపోయారని వారు విద్యార్థులకు తండకు చేసిన సేవలను జీవితకాలం గుర్తుపెట్టుకుంటామన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడు కుమార్ మాట్లాడుతూ జీన్య తండా వాసులు,యువకులు పూర్వ విద్యార్థుల చూపించిన ప్రేమ ఆప్యాయతను చూసి మైమర్చిపోయానని ఈ తండాలోనే పూర్తి పదవి కాలం చేసే అవకాశం వస్తే బాగుండేదని 12 సంవత్సరాల అనుబంధం ఈ తండాతో ఏర్పడిందని జీన్య తండా పాఠశాల గా కాకుండా కుటుంబంగా భావించుకొని పనిచేశానన్నారు.విద్యార్థుల ఎదుగుదలే ఉపాధ్యాయునికి ఎలకట్టలేని ఆనందమని ఐదో తరగతి వరకు ఉన్న ఈ పాఠశాలలో ఈ 12 సంవత్సరాల్లో ఏ ఒక్క విద్యార్థి కూడా ప్రైవేటు పాఠశాలకు వెళ్లకుండా ఐదవ తరగతి వరకు ఈ పాఠశాలలోనే నేర్చుకున్నారన్నారు.గురుకులాలు,మోడల్ స్కూల్లో ప్రవేశాల ఎంట్రెన్స్ ఎగ్జామ్ లకు పోటీపడి సీటు సాధించే విధంగా విద్యను నేర్పించానన్నారు.విద్యార్థి దశలోనే తలవంచుకొని పుస్తకాలను చదివితే భవిష్యత్తులో అందరూ మనల్ని ఆప్యాయంగా పలకరించే స్థాయికి సన్మాన పడతామన్నారు.జీన్య తండాలోని ప్రజలు మర్యాదస్తులు,శ్రమజీవులు ఎవరి జోలికి గొడవకు పోకుండా కష్టపడి పని చేసుకుంటారన్నారు.ఈ తండా నుండి భౌతికంగా దూరంగా ఉన్న ఎల్లప్పుడూ తండా అభివృద్ధి కోసం ఆరాటపడుతూ ఉంటానని, విద్య,వైద్య,సామాజిక,న్యాయపరంగా తండా వాసులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు.ప్రతి సంవత్సరం వినాయక చవితి కోసం 1000/- రూపాయల చందాను విరాళంగా ఇస్తానన్నారు.తండా ప్రజలతో విడదీయరాని బంధం ఏర్పడిందని భావోద్వేగంతో కన్నీటితో తండాను వీడి వెళుతున్నానన్నారు. జ్ఞాపకంగా విద్యార్థులకు టిఫిన్ బాక్స్,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బానోత్ నవీన్ నాయక్, మాలు నాయక్,రఘునాయక్,భావ్ సింగ్,వెంకన్న,సుమన్,పూర్వ విద్యార్థులు,తండా వాసులు,యువకులు,అంగన్వాడీ టీచర్,పూర్వ విద్యార్థులు, ప్రధానోపాధ్యాయుడు గుగులోత్ రాందాస్,రవీందర్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

**పసునూరి కుమార్ సార్ ఆశయాలను సాధిస్తాం**

**- ప్రధానోపాధ్యాయులు రాందాస్**

జీన్య తండాలో ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు చేపట్టిన గుగులోత్ రాందాస్ సార్ మాట్లాడుతూ 12 సంవత్సరాలుగా ఉపాధ్యాయుడు ఒకే చోట పని చేయడం అదృష్టమని,తండావాసులు, పూర్వ విద్యార్థులు కుమార్ సార్ పై చూపించిన ప్రేమ ఆప్యాయతను కళ్లారా చూశాను కావున సార్ సలహా సూచనలు తీసుకుని విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యను అందజేసి వాళ్ల భవిష్యత్తును చక్క దిద్దే విధంగా విద్యా బోధన చేస్తామన్నారు.తండా ప్రజల ఆప్యాయత అనురాగాలను అందుకుంటామన్నారు.

# గిరిరాజ్ కళాశాల సమస్యలు పరిష్కరించాలి



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం పి.డి.ఎస్.యు ఆద్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, కళాశాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగేష్, సలీం లు మాట్లాడుతూ కళాశాలలోకి ఆకతాయిలు, గంజాయి సంబంధించిన వ్యక్తులు వస్తున్నారని అన్నారు. అటువంటి వారు రాకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా, కళాశాల చుట్టూరా సీసీ కెమెరాలు అమార్చాల్సిందిగా కోరారు. కళాశాల చుట్టూరా ప్రహరీ గోడ నిర్మించాల్సిందిగా కోరారు. విద్యార్థులకు ఇంగ్లీషు, కంప్యూటర్ సంబంధించిన స్కిల్స్ పెరగడానికి కళాశాలలో నాలెడ్జ్ సెంటర్ ని ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. విద్యార్థుల అందరికీ పాఠ్యపుస్తకాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. రాష్ట్ర ఉన్నత విద్య శాఖ తెలిపిన విధంగా విద్యార్థులను ఎటువంటి స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను అడగవద్దని, సర్టిఫికెట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కళాశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాల్సిందిగా కోరారు. కళాశాల ప్రిన్సిపల్ ను కలసిన వారిలో పి.డి.ఎస్.యు కమిటీ సహాయ కార్యదర్శి నసీర్, నాయకులు అనిల్, మంగ, గోపాల్, చందన, వివేక్, లిఖిత, షన్నువర్మ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్**




అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వేడుకలు నిర్వహించనున్నందున అందుకు అనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని వేడుక స్థలం వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, వ్యవసాయ, స్త్రీ శిశు సంక్షేమం, తదితర శాఖల పనితీరును చాటేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్తమ ఉద్యోగుల ఎంపిక కోసం శాఖల వారీగా ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రావు, ఆర్డిఓ రాంచందర్, అడిషనల్ ఎస్పీ గుణశేఖర్, ఏఓ వీరభద్రప్ప, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**- సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్**



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి : మత్తు పదార్థాలకు విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని సీబీసీ ఫీల్డ్ పబ్లిసిటీ అధికారి బి.ధర్మ నాయక్ తెలిపారు. సోమవారం నిజామాబాద్ కేంద్రీయ విద్యాలయంలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో "నశా ముక్త భారత్ అభియాన్" లో భాగంగా మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించి విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకూ యువతకు ప్రమాదకరంగా మారుతున్న మాదక ద్రవ్యాలు, మత్తు పదార్థాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఆవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఇటీవల యువత గంజాయి తదితర మత్తు పదార్థాలకు బానిసలవుతున్నారన్నారు. మాదక



ద్రవ్యాలతో అనారోగ్యం పాలై జీవితం అంధకారమవుతుందని అన్నారు. యువత చదువుతోపాటు క్రీడలపై మక్కువ పెంచుకోవాలని, క్రమ శిక్షణతో కూడిన చదువు వలన ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. అలాగే కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ బి.ఎస్ మీనా మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాల సేవనం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఆకాశవాణి ట్రాన్సమిషన్ ఎగ్జిక్యూటివ్ అధికారి మోహన్ దాస్, సెంట్రల్ బ్యూర్ ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ అసిస్టెంట్ రసిద్, సీబీసీ ఎంటిఎస్ పోచయ్య, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నివారణ




**అక్షర విజేత/మరికల్/ ధన్వాడ,:** మరికల్ మండల కేంద్రంలో సోమవారము మాదకద్రవ్యాల నివారణ కేంద్ర సామాజిక న్యాయం సాధికారత మంత్రి శ్రీ తావర్చంద్ గెహ్లాట్ 2021 జూన్ 26న మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా, నశాముక్త భారత కోసం వెబ్సైట్లో ప్రారంభించారు. మాదకద్రవ్య దుర్వినియోగం లేని యువత ప్రపంచం యొక్క లక్ష్యం. యావత్ ప్రపంచం మాదకద్రవ్య వ్యసనం యొక్క ముప్పును ఎదుర్కొంటుంది. ఇది వ్యక్తి కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఈ డ్రగ్స్ బారిన పడే వారిలో 10 నుండి 17 సంవత్సరాల వారే ఎక్కువ. కావున వారి బంగారు భవిష్యత్తు నాశనం చేసే మత్తుపదార్థాల బారిన యువత పడకుండా చేయడం కోసం ఈ నశాముక్త భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయడం, చేయించడం జరిగింది. మరికల్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ బాలుర మరియు బాలికల ఉన్నత పాఠశాలలో ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రనోపాధ్యాయురాలు నాగరత్నమ్మ, ఉపాధ్యాయులు సంజీవకుమార్ ఇతరులు జిల్లా మహిళా సాధికారత కేంద్ర ఆర్థిక నిపుణులు విజయ్ కుమార్ విద్యార్థులు యువతి యువకులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

### -సిబ్బందికి సేఫ్టీ జాకెట్స్ పంపిణీ - జిల్లా విద్యుత్ అధికారి నరేష్




**అక్షర విజేత మరిపెడ:-** విద్యుత్ ప్రమాదాల పట్ల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ మహబూబాబాద్ జిల్లా అధికారి నరేష్ అన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ ఆదేశాల మేరకు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం తొర్రుర్ డివిజన్ పరిధిలోని డోర్నకల్ నియోజక వర్గం లోని మరిపెడ, చిన్నగూడూరు, దంతాల పల్లి, నర్సింహుల పేట మండలాలకుచెందిన విద్యుత్‌శాఖ ఓ అండ్ స్టాఫ్ తో విద్యుత్ ప్రమాదాల పై ,పొలం బాట ,విద్యుత్ అంతరాయల కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. మరిపెడ పట్టణం లో ఓ ఫంక్షన్ హాలులో జరిగిన సమావేశంలో ఎస్ ఈ పాల్గొని మాట్లాడారు. విద్యుత్ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించి. తగిన సూచనలు ,ప్రమాదాల నివారణకు జాగ్రత్తలు గురించి వివరించారు.. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. విద్యుత్ సిబ్బంది గ్రామ గ్రామానా రైతులకు, ప్రజలకు విద్యుత్ ప్రమాదల జరగకుండా జాగ్రత్తలు తీసుకునే విధంగా సూచనలు చేస్తూ అవగహన కల్పించాలన్నారు.

అనంతరం సిబ్బందికి సేఫ్టీ జాకెట్స్ లను అందజేశారు. మరిపెడ లో పొలం బాట కార్యక్రమంలో రైతుల తో కలసి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో తొర్రుర్ డి ఈ మధుసూదన్, మరిపెడ సబ్ డివిజన్ ఎడిఈ లోక్ నాద్ రెడ్డి,నెల్లికుదురు ఏడిఈ పాపిరెడ్డి, ఏఈ లు,,సబ్ ఇంజనీర్ లు ,సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్ మెన్లు,ఏ ఎల్ ఎం లు,జె ఎల్ ఎం లు విద్యుత్ సిబ్బంది,పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ దాడి

### -లక్ష పై చిలుకు నగదు స్వాధీనం

### -నలుగురు పేకాట రాయుళ్ళ అరెస్టు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ రూరల్ మండలం మల్లారం గ్రామం వద్ద పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం ఏసీపీ విష్ణుమూర్తి ఆధ్వర్యంలో పేకాట స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. మల్లారం గ్రామ సమీపంలో ఉన్న మేఘన డెంటల్ కళాశాల వద్ద పేకాట ఆడిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. పేకాట ఆఢుతున్న నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.1,03,810 నగదు స్వాధీనం చేసుకున్నారు. మూడు సెల్ ఫోన్లను సీజ్ చేశారు. స్థానికంగా ఉన్న బేకరి వెనుక పేకాట స్థావరాన్ని భగ్నం చేయడం గమనార్హం. ఈ దాడుల్లో సిఐ పురుషోత్తం, సిబ్బంది లక్ష్మణ్, రాజేశ్వర్, రాములు, అనిల్, నర్సయ్య, సుధాకర్, ఆజాంలు దాడులు నిర్వహించారు.

# మున్సిపాలిటీ అభివృద్ధి పనులు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.** : వనపర్తి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో మంజూరు అయిన అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.

సోమవారం మధ్యాహ్నం కలెక్టర్ ఛాంబర్ లో మున్సిపల్ అధికారులు, ఇంజనీర్లతో సమీక్ష నిర్వహించారు. వనపర్తి జిల్లా మున్సిపాలిటీ లలో టి .యు. ఎఫ్. ఐ.డి.సి., ఎస్ డి ఎఫ్ నిధులతో మంజూరు అయిన పనులు, ప్రస్తుతం పనుల పురోగతి పై మున్సిపల్ ఇంజనీర్లు, మున్సిపల్ కమిషనర్ తో సమీక్ష నిర్వహించారు.

సి.సి. రోడ్లు, డ్రైన్ లు, రోడ్డు విస్తరణ, నిర్మాణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే పనులు ప్రారంభమైన వాటిని త్వరితగతిన పూర్తిచేసి టెండర్ పూర్తికాని వాటికి వారం రోజుల్లో టెండర్ పిలవాలని ఆదేశించారు. శాఖా పరమైన అనుమతులు పొందాల్సిన వాటిని ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించి అనుమతులు తీసుకోవాలని కార్యనిర్వహక ఇంజనీరు పబ్లిక్ హెల్త్ విజయ భాస్కర్ రెడ్డి ని ఆదేశించారు. పనులు పెండింగ్ లో పెట్టవద్దని, అదే సమయంలో పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అదనపు కలెక్టర్



లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, పబ్లిక్ హెల్త్ కార్యనిర్వహక ఇంజనీరు విజయ్ భాస్కర్ రెడ్డి, డి. ఈ లు, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, రోడ్లు భవనాల అధికారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నుండి ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్



**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి** ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశం హాలులో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం మొత్తం 35 ఫిర్యాదులు అందాయని, వచ్చిన దరకాస్తులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ శ్రీనివాస రావు, ఆర్డీఓ రాంచందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ లో హార్ ఘర్ తిరంగా కార్యక్రమం

### -బిజెవైఎం ఆధ్వర్యంలో భారీ ర్యాలీగ వెళ్లిన విద్యార్థులు, కార్యకర్తలు




**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ పట్టణంలో హార్ ఘర్ తిరంగా కార్యక్రమం జరిపారు. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా హత్నూర మండల బిజెవైఎం మండల అధ్యక్షుడు కుమ్మరి గణేష్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా నుండి దౌల్తాబాద్ బస్టాండ్, కాసాల చౌరస్తా వరకు విద్యార్థులతొ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బిట్ల మహేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా భారత దేశ ప్రధాని నరేంద్ర మోడి పిలుపు మేరకు ఉత్సవాలు జరపాలని నిర్ణయించారు. హార్ ఘర్ తిరంగా కార్యక్రమం ప్రతి గ్రామంలో ప్రతి పౌరుడు భాద్యత నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఒక్కప్పుడు జాతీయ జండా ఎగురవేయ్యాలి అంటే కేవలం ప్రభుత్వ కార్యాలయాల వద్ద మాత్రమే ఎగురవేసే వారు. కానీ నరేంద్రమోదీ మోడీ దేశ ప్రధాని అయిన తర్వాత ప్రతి ఇంట్లో జెండా ఎగుర వేసే అవకాశం వచ్చిందని కొనియాడారు. దేశ ప్రజలు ప్రతి ఒక్కరు దేశ భక్తి కలిగి ఉండాలని ఆయన సూచించారు. అనంతరం బిజెపి నర్సాపూర్ నియోజకవర్గం కో కన్వీనర్ ఎర్ర సతీశ్ యాదవ్ మండల కార్యదర్శి తోటరాజు, ఉపాధ్యక్షుడు చంద్రం గౌడ్, బిజెవైఎం మండల మాజి అధ్యక్షుడు కుమ్మరి రాజేష్, తొ పాటు భారీగా విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 154 ఫిర్యాదులు

### -అర్జీలను వెంటవెంటనే పరిష్కరించాలి : కలెక్టర్

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. అర్జీలకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను వెంటదివెంట పరిష్కరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 154 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, డీఆర్డీఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన



చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న మట్టి రవాణాను నియంత్రించాలి



**-జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం**



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి భారత్ మాల రోడ్డు నిర్మాణంలో భాగంగా జిల్లాలో నిర్మిస్తున్న ఆరు వరుసల రోడ్డు నిర్మాణానికి ఐజ మండలం బింగిదొడ్డి గ్రామ చెరువు నుండి కాంట్రాక్టర్లు అక్రమంగా తరలిస్తున్న మట్టి రవాణాను నియంత్రించాలని ఐజ మండల కేంద్రానికి చెందిన మత్స్యకార సంఘం నాయకులు కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలిఆచారి, ఆర్డీఎస్ మాజీ నీటి సంఘం అధ్యక్షులు తనగల సీతారామ రెడ్డి, అడ్వకేట్ మధు కుమార్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా మాస్టర్ షేక్షావలి ఆచారి మరియు మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు దరిశెల్లి మాట్లాడుతూ... గత రెండు సంవత్సరాలుగా భారత్ మాల సిక్స్ లైన్ కాంట్రాక్టర్లు ఎలాంటి అనుమతులు పొందకుండా బింగి దొడ్డి చెరువులో నుండి ఒండ్రు మట్టిని తొలగించి 50 అడుగుల లోతుల్లో మొరము త్రవ్వి సిక్స్ లైన్ రోడ్డు కు అక్రమంగా తరలిస్తున్నారని ఆరోపించారు. ఇట్టి విషయంపై సంబంధిత ఇరిగేషన్, మైనింగ్ అధికారులను సంప్రదిస్తే ఎలాంటి అనుమతులు పొందలేదని అధికారులు చెప్పారన్నారు. 1984 నుండి బింగిదొడ్డి చెరువులో ఐజ పట్టణానికి చెందిన మత్స్యకారులు చేప పిల్లలను వదిలి వాటిని పెంచి చిరు వ్యాపారంతో కుటుంబాలను నడుపుకునేవారన్నారు. భారత్ మాల కాంట్రాక్టర్లు 50 అడుగుల లోతు మట్టిని తీయడంతో చేపలను వదిలే అవకాశం లేక దాదాపు 500 కుటుంబాలు రోడ్డున పడే దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ కాకతీయ చట్టం కింద మూడు అడుగుల లోతు కంటే ఎక్కువ తీయకూడని అవకాశం ఉంటది కానీ దాదాపు 50 అడుగుల లోతుల్లో మట్టిని తీసి అక్రమ చర్యలకు పాల్పడుతున్నారని భారత్ మాల కాంట్రాక్టర్లపై విరుచుకుపడ్డారు. కాంట్రాక్టర్లు లక్షల మెట్రిక్ టన్నుల మట్టిని అక్రమంగా తరలించారని అదేవిధంగా వడ్డేపల్లి మండలం తనగల గట్టు విషయంలోనూ తక్కువ పరిమిషన్ తీసుకొని వేల టన్నుల మెట్రిక్ టన్నుల మట్టిని తరలించి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్లపై అధికారులు చర్యలు చేపట్టి రోడ్డున పడ్డ 500 మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉసిరికపల్లి గ్రామంలో కెమికల్ కంపెనీ వద్దని గ్రామస్తుల ధర్నా

**-ధర్నాలో పాల్గొని మద్దతు ప్రకటించిన బిజెపి మండల అధ్యక్షుడు అశోక్ సాదుల**





అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి : నర్సాపూర్ నియోజకవర్గం పరిధిలోని శివ్వంపేట మండలం ఉసిరికపల్లి గ్రామంలో ఫెర్మాక్ బయో ప్రైవేట్ లిమిటెడ్ కెమికల్ కంపెనీ వద్ద గ్రామ ప్రజలు ధర్నా చేశారు. ఈ ధర్నాలో బిజెపి శివ్వంపేట మండల అధ్యక్షుడు అశోక్ సాదుల పాల్గొని గ్రామస్తులు చేస్తున్న ధర్నా కు మద్దతు ప్రకటించారు. ఈ కెమికల్ కంపెనీ నిర్మిస్తే దాని నుండి వెలువడే కాలుష్యా వ్యర్థాల వల్ల పర్యావరణం పాడవుతుందని సాదుల ఆవేదన చెందారు. పంట పొలాలు దెబ్బతింటాయని అలాగే పాడి పశువులు, గ్రామ ప్రజలు అనారోగ్యం పాలవుతారని అన్నారు. ఈ కాలుష్యం వల్ల భూగర్భ జలాలు కూడా నాశనం అవుతాయని ఆయన అన్నారు.రేపటి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ కంపెనీపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ పరిశ్రమను బంద్ చేయాలని ధర్నాలో పాల్గొన్న గ్రామస్తులు రైతులు పరిశ్రమకు వ్యతిరేకంగా పలు నినాదాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉసిరికపల్లి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జ్యోతిరావు బాపూలే బాలికల పాఠశాలను అదనపు కలెక్టర్ తనిఖీ.



అక్షర విజేత/మరికల్/ ధన్వాడ. మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో గల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. సోమవారం మరికల్ లోని మహాత్మ జ్యోతిరావు బాపూలే బాలికల పాఠశాలను అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో సరైన వసతులు లేక విద్యార్థినీలు ఇబ్బంది పడుతున్నారని, వర్షాకాలంలో భవనంలో విద్యార్థినులు నిద్రించడానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. నీళ్లు విద్యార్థినీల గదిలోకి ప్రవేశిస్తున్నాయి. ఉదయం తరగతిగదిగా మరియు రాత్రి వేళల్లో నిద్రించడానికి ఒకే గదిని ఉపయోగిస్తున్నారు. వర్షం పడినప్పుడు గోడలో నుంచి నీళ్లు తరగతి గదిలోకి ప్రవేశిస్తున్నాయి. బాత్రూమ్స్ కూడా సరిపోవని, విద్యార్థులు విద్యార్థినిలు ఉన్నటువంటి డార్మెట్రీస్ కి డోర్స్ కూడా లేవు. ప్రస్తుతము ఇప్పుడున్న ఈ భవనంలో ఐదవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థినీల్ల సంఖ్య 450.ప్రస్తుతం విద్యార్థులు నివసిస్తున్న భవనం సరిపోవట్లేదు. కాబట్టి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అన్నీ వసతులు ఉన్నటువంటి భవనంలోకి తమ యొక్క పిల్లలను మార్చాలని అదనపు కలెక్టర్కు విన్నవించారు. జిల్లా పౌర సంబంధాల అధికారి నారాయణపేట చే జారి చేయబడింది.

# గుంతల రోడ్డు కనీసం కంకర వేయించండి.?



**-చిన్నారులు వృద్దులు ఇబ్బందులు**

**-ఎం.డి జబ్బర్ సిపిఎం జిల్లా కార్యదర్శి**

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి. : వనపర్తి జిల్లా కేంద్రంలోలక్ష్మీ నరసింహ కాలనీ ముఖ ద్వారం పెబ్బేరు ప్రధాన రోడ్డు కనీసం గుంతలు కంకరైన వేసి గుంతలు పూడ్చాలి సిపిఎం డిమాండ్ చేశారు. పెబ్బేరు ప్రధాన రోడ్ లక్ష్మీ నరసింహ కాలనీ ముఖ ద్వారం దగ్గర రోడ్డు ప్రక్కన వర్షానికి పెద్ద గుంతలు పడి వాహనదారులు వృద్ధులు చిన్నారులు కింద పడి గాయాల పాలవుతున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కంకర వేసి రూలర్ తిప్పాలి అదేవిధంగా సిసి రోడ్డు వేయాలి వెంటనే రోడ్డు నిర్మాణం పని చేయించాలని ఎం.డి జబ్బర్ గారు సిపిఎం జిల్లా కార్యదర్శి డిమాండ్ చేశారు. లేనియెడల ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కంచ రాములు, కౌన్సిలర్ భాష నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ లో ఎంపీ మల్లురవి ని కలిసిన మాలమహానాడు నాయకులు



అక్షర విజేత:అచ్చంపేట : వర్గీకరణ వ్యతిరేక ఉద్యమంలో భాగంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర మూడు రోజుల ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న అచ్చంపేట డివిజన్ మాలమహానాడు నాయకులు తదనంతరం తెలంగాణ భవనంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి సార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సీ వర్గీకరణ గురించి మల్లురవి తో మాట్లాడడం జరిగిందని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కలముల బాలస్వామి, ఉపాధ్యక్షులు ఎల్లికంటి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నాగిల్ల బాలచంద్రయ్య, కోశాధికారి నరేందర్, ప్రచార కార్యదర్శి తైల్లి శ్రీధర్, సీనియర్ నాయకులు దివాకర్,ఎనుపోతుల అనిల్,జాతీయ యువజన ఉపాధ్యక్షులు పెర్మల రాజేష్,సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు,గంధం స్వామి జిల్లా నాయకులు మద్దెల ఆనంద్,సిద్దాపూర్ చెన్నయ్య,సంఘి ప్రహలాద్, యాట స్వామి,నాగిళ్ళ రామకృష్ణ, మొదలగున వారు పాల్గొన్నారు

# దిరుసుమర్రు పంచాయితీ నిదులు గోల్మాల్

**-నిధులు దుర్వినియోగం... -నిబంధనలు ఉల్లంఘన... -ఉపసర్పంచ్ ఆరోపణ ఈవోపిఆర్డి విచారణ..**

**అక్షరవిజేత,భీమవరం :** దిరుసుమర్రు గ్రామ పంచాయితీ. ఉపసర్పంచ్ అల్లూరి గంగాధర రాజు పంచాయితీ పై జులై 1న మూడు అంశాలపై ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదులో ఆరోపణలు ఇలా ఉన్నాయి.. వంచాయితీలో నిబంధనల ఉల్లంఘన, అజెండాలో పొందుపరచకుండా, పాలక వద్ద సభ్యులను మోసం చేసి రూ. 56, 799 విధులు డ్రా చేసినట్లు, పాలకవర్గ సభ్యులు అనుమతి లేకుండా కాంట్రాక్ట్ పద్దతిలో కార్మికులను కొనసాగించుటపాలకవర్గం కొలువుదీరిన తర్వాత ఏడాది పాటు సర్పంచ్, గ్రామ కార్యదర్శి ఏ విధమైన రికార్డులు అడిగిన చూపలేదని ఉప సర్పంచ్ అల్లూరి గంగాధర ఆరోపించారు.



# జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు



అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి : జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను సోమవారం ప్రముఖ దర్శక సినీ నిర్మాత హరీష్ శంకర్, యాంకర్ సుమ దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం చేయించి ఆలయ విశిష్టతను తెలిపి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి పురేందర్ కుమార్, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



# మృతి చెందిన సమగ్ర శిక్షక ఉద్యోగులకు నివాళులర్పించిన సీఆర్పీలు



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల విద్యా వనరుల శాఖ కార్యాలయం ముందు సోమవారం మృతి చెందిన సమగ్ర శిక్షకుల చిత్రపటాలకు జ్యోతిని వెలిగించి, పూలమాలలు వేసి సిఆర్పిలు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోర్తాడ్, ఏర్గట్ల మండలాల సిఆర్పీలు మాట్లాడుతూ నూతనంగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర శిక్షక ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, మినిమం టైం స్కేల్ అమలు చేయాలని, మరణించిన సమగ్ర ఉద్యోగులకు ఎక్స్గ్రేషియా చెల్లించాలని వారు ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. సమగ్ర శిక్షకుల సమస్యలను పరిష్కరించని యెడల రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా నిరసనలు, చేపడుతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్, ఏరుగట్ల మండలాల సిఆర్పిలు, నవీన్, సాయిరాం, శ్రావణ్, పరిమళ, ప్రేమ, స్వరూప,వినిత, సురేష్, రాము, మధు, శేఖర్ ,గంగ ప్రసాద్, పండరి మహేందర్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి...

-పలు అనుమానలు మిస్టరీగా మారిన యువకుడు మరణం...

-ఇది హత్య ఆత్మహత్య అను కోణంలో పోలీసుల దర్యాప్తు

-గంజాయి మత్తులో దారుణ హత్య...

-భయాందోళనలో స్థానికులు

-పరారీలో ఉన్న కొందరు వ్యక్తులు...



**అక్షరవిజేత,భీమవరం:** పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం వేంపాడు గ్రామానికి చెందిన నల్లగంగుల నిఖిల్ వయసు 25 సం" వివరాల్లోకి వెళ్తే సదరు వ్యక్తి గునుపూడి గ్రామంలో నివసిస్తూ ఉద్యోగరీత్యా ముంబైలోనే సీ ఫుడ్ ట్రేడింగ్ కంపెనీలో ఇన్స్పెక్షన్ ఆఫీసర్గా పనిచేయు చున్నాడు ధీ . 12/ 8 /2024 ఆఫీస్ పని మీద ఉదయం 5 గంటలకు విజయవాడ నుంచి కన్యాకుమారికి వెళ్ళవలసి ఉండగా అయితే అతని బాల్య స్నేహితుడు ముల్లం పవన్ కుమార్ తో కలిసి ఆకివీడు పనిమీద వెళుతున్నాను అని చెప్పి కుటుంబ సభ్యులతో తెలిపి ముల్లం పవన్ కుమార్ అనే వ్యక్తి పథకం ప్రకారం గంజాయి సేవించి ఉండి గోరింతోట గ్రామానికి చెందిన ముగ్గురు యువకులతో కలిపి పాత గొడవలు ఆర్థిక లావాదేవీలు నేపథ్యంలో హత్య జరిగి ఉండొచ్చని కుటుంబ సభ్యుల అనుమానం

స్థానికుల సమాచారం ప్రకారం కేసును పక్కదారి పట్టించ దానికి సదరు వ్యక్తిని ఒక రాడ్డుతో ఎనకాల తలపై కొట్టి చంపి బాడీని పక్కనే ఉన్న రైల్వే ట్రాక్ పై పడేయడం పట్లపలు అనుమానలకు రేకెత్తిస్తుంది అయితే రైల్వే అధికారులు వాళ్ళ కథనం ప్రకారం సదరు వ్యక్తి ట్రైన్ గుద్దటం వల్ల చనిపోలేదని చెప్పి స్టేట్మెంట్ ఇవ్వడం పట్ల కేసు పలు అనుమానలకు రేకెత్తిస్తుంది పోలీసులు కేసు నమోదు చేసి ఇది హత్య లేక ఆత్మహత్య కోణంలో దర్యాప్తు చేస్తున్నారు

# రాజవరం టిడిపి నాయకుడు బొందు కాశీ విశ్వనాధ్ నుంచి తనకు ప్రాణ రక్షణ కల్పించాలని పాయకరావుపేట పోలీసులను ఆశ్రయించిన మోసా అప్పలరాజు



**అక్షరవిజేత,పాయకరావుపేట. :** మండలంలోని రాజవరం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు బొందు కాశీ విశ్వనాధ్ నుంచి తనకు ప్రాణ హాని ఉందని, తనకు, తన కుటుంబానికి కాశీ విశ్వనాధ్ నుంచి ప్రాణ రక్షణ కల్పించాలని మండలంలోని పాల్మెన్ పేట పంచాయతీ, కొర్లయ్యపేట గ్రామానికి చెందిన జాతీయ మత్స్యకార సంఘం ఎపి అధ్యక్షుడు మోసా అప్పలరాజు ఆదివారం పాయకరావుపేట పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పాయకరావుపేట పోలీసులకు ఫిర్యాదు చేసిన అనంతరం పట్టణంలోని పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ వద్ద జరిగిన విలేఖరుల సమావేశంలో మోసా అప్పలరాజు మాట్లాడుతూ... ఈ నెల 9 తేదీన పాయకరావుపేట టిడిపి కార్యాలయంలో ప్రెస్ మీట్ పెట్టిన బొందు కాశీ విశ్వనాధ్ తనపై అసత్య ఆరోపణలు చేశాడని, తనపై పలు పోలీసు స్టేషన్లలో కేసులు ఉన్నాయని ఆరోపించాడని ఇవి పూర్తిగా అవాస్తవమని అన్నారు. ఇటీవల పాల్మెన్ పేటలోని 21 హేచరీలకు తన అనుచరులతో కలిసి వెళ్లిన కాశీ విశ్వనాధ్ ప్రస్తుతం హేచరీలలో పని చేస్తోన్న రొయ్య పిల్లల ప్యాకింగ్ ఏజెంట్లను తొలగించి, తెలుగుదేశం పార్టీకి చెందిన ఏజెంట్లను నియమించాలని హేచరీ యాజమాన్యాలు బెదిరిస్తున్నారని ఆరోపించారు. రాజయ్యపేట గ్రామానికి చెందిన 50 మంది తన అనుచరులతో సాయి మెరైన్ హేచరీకి వెళ్లి అక్కడ పని చేస్తోన్న ప్యాకింగ్ ఎజెంట్లు, కార్మికులపై కర్రలు, రాడ్లతో దాడికి పాల్పడ్డాడని అన్నారు. ఈ విషయమై తాము పాయకరావుపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. ప్రస్తుతం తమ గ్రామంలో పోలీసు పికెటింగ్ కొనసాగుతోందని చెప్పారు. ఇదేసమయలో కాశీ విశ్వనాధ్ తనసాటి మత్స్యకారులను తనపై దాడి చేసేందుకు ఉసుగొలుపుతున్నాడని అన్నారు. కాశీ విశ్వనాధ్ వల్ల తనకు, తన కుటుంబానికి ప్రాణ హాని ఉందని అప్పలరాజు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసు అధికారులు తన ఫిర్యాదుపై చట్టరీత్యా తగు విచారణ చేపట్టి తనకు, తన కుటుంబానికి కాశీ విశ్వనాధ్ నుంచి ప్రాణ రక్షణ కల్పించి తనకు న్యాయం చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేశానని మోసా అప్పలరాజు తెలిపారు.

# దోషులను కఠినంగా శిక్షించాలని ఎ.పి. బహుజన జే.ఏ.సి కమిటీ క్యాండెల్ ర్యాలీ...



**అక్షరవిజేతభీమవరం :** రెండు రోజుల క్రితం విజయ వాడ లో డా బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం స్మృతి వనంలో గుర్తు తెలియని వ్యక్తులు చేసిన విధ్వంసాన్ని నిరసిస్తూ దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ ఎపి బహుజన జేఏసి కమిటీ ఆధ్వర్యంలో భీమవరం ప్రకాశం చౌక్ సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. కాటం స్థాన్లీ రాజు, తాళ్లూరి మధు, కోనా జోసెఫ్ మాట్లాడుతూ అమరావతిలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహం ఉన్న స్మృతివనంలో దాడి భారత రాజ్యాంగంపై జరిగినట్లేనని, స్మృతి వనంలోని శిలాఫలకాలను, వస్తువులను కొంత మంది నాశనం చేయడం దారుణ చర్య అని ఖండించారు. భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ ఆర్ అంబేద్కర్ 125 అడుగుల కాంస్య విగ్రహం రాష్ట్రంలోనే సామాజిక చిహ్నంగా గుర్తింపు పొందిందన్నారు. ఈ దాడి ఎల్ రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీస్తుందని, దాడి చేసిన వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని వారు డైమండ్ చేశారు. కార్యక్రమంలో బిరుదుగడ్డ రమేష్ బాబు, దానం విద్యా సాగర్, ఇది రవి కుమార్, గరికి ముక్కు అలీషా, చిగురపాటి రాహేలు,గరికిపాటి చంద్రకళ, బెతల కమలాకర్,బుంగ ఆదాము బోడిగడ్డ యహెూశావా, కందికట్ల నాగరాజు, బడుగు అశోక్, తులూరి ప్రశాంత్, బోడిగడ్డ సునీల్, గొల్లమందల స్థాన్లీ జోన్స్, ఇల్లూరి సంపత్ , బందెల జార్జీ రాజు, బందెల ప్రమీలా, టోనీ, కోనా రంజిత్, గాతల సందీప్, గోగులమండ కృష్ణ మూర్తి, బలే ఏసుబాబు,వస్త్రాల రవి,పిల్లి అమూల్యరావు, పుచ్చకాయల నారాయణ,విప్పర్తి సత్యవేణి, సత్యాల సంతకుమారి, జాలే సునీత, దాకారపు సరోజ్ బాబు, పార్ల సునీల్, శ్రీను పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణను ఉపసంహరించుకోవాలి



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గంలోని భీంగల్ పట్టణంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో భీంగల్ జేబిఎన్ ఫంక్షన్ హాల్ లో సోమవారం మలాల సంక్షేమ ఐక్యవేదిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మండలం లోని అన్ని గ్రామాల నుంచి మాలలు పెద్ద సంఖ్యలో మహిళలు సహితం పాల్గొని సంఘీభావం తెలిపారు. రాబోయే రోజుల్లో మన మాల జాతి యొక్క అత్యుత్వం అభివృద్ధి కోసం మనం అందరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ యొక్క ఆచరణకు కంకణం కట్టుకొని ముందుకు సాగాలని తీర్మానం చేశారు. అనంతరం భీంగల్ బస్టాండ్ నుండి నినాదాలు చేస్తూ కలినడకతో ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి, స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆల్ మాల స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్ మాట్లాడుతూ,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వాలు ఎస్సీ మలాల ఉపకులాలకు అన్యాయం చేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ ఉపసంహరించుకోకుంటే కేంద్రంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి మెడలు వంచి మా హక్కులు మేము సాధించుకుంటామని హెచ్చరించారు. రానున్న రోజుల్లో పై మూడు జిల్లాలు తిరుగుతూ మాల జాతిని ఏకం చేసి హైదరాబాదులో శక్తి ప్రదర్శన నిర్వహిస్తామని హెచ్చరించారు.

# దేశ భక్తి, ఐక్యతను చాటి చెప్పే విధంగా భారీ తిరంగా ర్యాలీ నిర్వహించిన బిజెపి





**అక్షర విజేత, నిజామాబాద్ సిటి :** నగరంలోని గాంధీ చౌక్ చౌరస్తా నుండి ఎన్టీఆర్ చౌరస్తా వరకు భారతీయ జనత పార్టీ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తో పాటు బిజెపి నాయకులు, కార్యకర్తలు, యువత విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని గుండెల నిండా దేశభక్తితో భారత్ మాతాకీ జై అంటు నినాదాలతో నగరం హెూరేత్తి పోయింది. ఎన్టీఆర్ చౌరస్తాలో సామూహిక జాతీయ గీతలాపన కార్యక్రమం నిర్వహించిన అనంతరం అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయమ మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర సంగ్రామంలో తల్లి భారతవని దాస్య సంకెళ్లు తెంచడానికి ఎందరో వీరులు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రాణాలు అర్పించడం జరిగిందని, వారి ఆత్మ బలిధానాల కారణంగా మనం ఈ రోజు స్వేచ్ఛ వాయువును పీల్చుకొగాలుగుతున్నాం అని అన్నారు. ఆ అమరుల త్యాగాలను స్మరించుకుంటు భారతదేశ ఐక్యతను, జాతీయతను, దేశభక్తిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పే విదంగా భారత దేశమంతటా నరేంద్రమోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా నగరంలోని గాంధీ చౌక్ నుండి ఎన్.టి.ఆర్ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ రోజు ప్రపంచ దేశాలు భారత్ వైపు చూస్తున్నాయి అంటే కారణం మనలో ఉన్న దేశభక్తి, సంస్కృతి, సంప్రదాయలే అని, తల్లితండ్రులు కానీ, గురువులు కానీ, చిన్నప్పటినుండే పిల్లలలో దేశభక్తి పెంపొందించే విదంగా ఆ ఛత్రపతి శివాజీ మహారాజ్ కి, జిజీయాభాయ్ ఎలా దేశభక్తిని నూరి పోషిందో ఆ విదంగా ప్రతి ఇంట్లో ఒక శివాజీ మహారాజ్ ను తయారు చేయాలని అన్నారు. మనుషులు ఎందరో పుడుతుంటారు కానీ చరిత్రలో కొందరే నిలుస్తారు అని అలా చరిత్ర పూటలలో నిలిచిన వారిలో భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీభాయ్ లాంటి వీరులను, వీరవనీతలను ఆదర్శంగా తీసుకొని నేటి యువతరం ముందుకు పోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ దేశాన్ని రెండు వందల సంవత్సరాలు బ్రిటిష్ వారు పరిపాలించి దోచుకుంటే, మత ప్రతిపదికన ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేసింది కాంగ్రెస్ అని, కాంగ్రెస్ అరవై ఏండ్ల పాలనలో తల్లి భరతమాత తల వంటి భాగం కాశ్మీర్ లో మన త్రివర్ణ పథకాన్ని ఎగురావేయలేని పరిస్థితి మనం చూసామని, కానీ కేంద్రంలో బిజెపి నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చాక ఈ రోజు కాశ్మీర్ వికసిత్ భారత్ లో స్వేచ్ఛ వాయువుని పీల్చుకుంటుందని, దేశంలో శాంతి భద్రతలు కానీ, సంక్షేమ ఫలాలు కానీ అట్టడుగు స్థాయి చివరి వ్యక్తికి కూడా కేంద్ర ప్రభుత్వం అందించే పథకాలు చేరుతున్నాయని, ప్రపంచ దేశాలకే పెద్దన్న పాత్ర పోషించే స్థాయికి భారత్ చేరుకుందని, అన్నారు. భారతీయుల అందరి లక్ష్యం జాతీయ పునర్నిర్మాణం, భారత దేశాన్ని విశ్వగురుగా చూడాలనే సంకల్పం సాకారానికి మహనీయుల పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని వారి ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా కలిసి ముందుకు పోవాల్సిన అవసరం ఉందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు, బీజేపీ నాయకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ యువ నాయకులు



**అక్షర విజేత, మోర్తాడ్ :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన యువ కాంగ్రెస్ నాయకుడు మారోడి సురేష్, తన స్నేహితుల బృందంతో అమెరికా పర్యటన ముగించుకొని తిరిగి వస్తున్న బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి హైదరాబాదులోని విమానాశ్రయంలో పుష్పగుచ్చాలు అందించి అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. బాల్కొండ నియోజక వర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి ఉన్న అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని, బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులుముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సీ.ఎం. రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చేందుకు అమెరికా పర్యటనకు వెళ్లగా, అమెరికాలో ముత్యాల సునీల్ కుమార్ రెడ్డికి సత్సంబంధాలు ఉన్న నేపథ్యంలో,సీ.ఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ పెట్టుబడుల రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు సీ.ఎం. రేవంత్ రెడ్డి కృషిచేస్తున్న నేపథ్యంలో తనకున్న అనుభవాన్ని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి అమెరికా పర్యటనకు వెళ్లి, సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడుల విషయంలో ,తన వంతు బాధ్యతగా ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి కృషి చేయడం పట్ల, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన యువ కాంగ్రెస్ నాయకులు మారోడి సురేష్, తన బృందం సభ్యులతో తన వాహనంలో హైదరాబాదు ఎయిర్ పోర్టుకుతరలి వెళ్లి ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు అభినందనలు తిమ్మాపూర్ గ్రామ కాంగ్రెస్ యువ నాయకులుమారోడి సురేష్ తెలియజేశారు.

# నూతనంగా నిర్మించిన వెంకటరమణ రైస్ మిల్లు ప్రారంభించిన జుక్కల్ ఎమ్మెల్యే తోటి లక్ష్మీకాంతరావు





**అక్షర విజేత నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలో సోమవారం రోజున వాజీద్ నగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన తోట రాములు శ్రీ వెంకటరమణ రైస్ మిల్ ను ప్రారంభించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఈ రైస్ మిల్ ఏర్పాటు వల్ల చుట్టు పక్కల గ్రామాల రైతులకు చాలా ఉపయోగపడుతుందన్నారు.రైతులు పండించిన ధాన్యం పట్టణాలకు తీసుకెళ్లాల్సిన అవసరం లేకుండా..

అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసి రైతులకు రవాణా భారాన్ని తగ్గించినందుకు తోట రాములు ఎమ్మెల్యే అభినందించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ పాల్గొన్నారు.

# విద్యార్థులు యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## -జిల్లా లీగల్ అధికారి శివలి





**అక్షర విజేత జోగులాంబ గద్వాల ప్రతినిధి :** విద్యార్థులు యువత చెడు మార్గాలకు అలవాటు కాకుండా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని జిల్లా లీగల్ అధికారి శివ అన్నారు. సోమవారం మహిళా శిశు సంక్షేమ శాఖ జోగులాంబ గద్వాల ఆధ్వర్యంలో ఎర్రవల్లి మండల పరిధిలోని ఎర్రవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బి వీరాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్ గార్లపాడు ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థులకు మాదకద్రవ్యాల చెడు అలవాట్లను వివరిస్తూ వాటికి దూరంగా ఉండేటట్లు విద్యార్థుల చేత ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్ట్రిక్ట్ చైల్డ్ ప్రొటెక్షన్ లీగల్ ఆఫీసర్ శివ హాజరై డ్రగ్స్ ను ఉపయోగించడం వల్ల యువతలో సంభవించిన మార్పుల గురించి ప్రస్తుత తరుణంలో యువత మాదకద్రవ్యాలకు బానిసగా మారుతున్నారని ఈ విధంగా బానిసలుగా మారడం ద్వారా తమ భవిష్యత్తు మొత్తం అంధకారం లోకి వెళుతుందని కాబట్టి అలాంటి సంఘటనలు ఎక్కడ కూడా జరగకుండా మన వంతుగా కృషి చేయాలని సూచించారు. డ్రగ్స్ బారిన పడినవారు ఆ మైకంలో మునిగిపోయి భవిష్యత్తు యొక్క లక్ష్యాలను చేరుకోవడానికి దూరం అవుతున్నారు కాబట్టి ఎవరు కూడా వాటి అంచులకి వెళ్లకుండా భవిష్యత్తులో మంచి చదువులు చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలని కోరారు. గ్రామాలలో రక్షణకు సంబంధించి గాని,ఎలాంటి బాల్య వివాహాలు జరిగిన బాల కార్మికులుగా ఎవరైనా బాలలను గుర్తిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా 100 లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని బాలలకు గల హక్కులను కాపాడుట కొరకు మీకు 24 గంటలు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 అందుబాటులో ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నిక ప్రచారానికి వెళ్తూ ఉట్నూర్ లో ఆగిన మంత్రి సీతక్క

## -ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులను నియమించాలని మెమోరండం ఇచ్చిన ఆత్రం సుగుణక్క



**. అక్షర విజేత. జైనూర్ :** ఉట్నూర్: మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా వార్ధా నియోజకవర్గంలో ప్రచారం చేయటానికి ములుగు నుండి బయలు దేరిన మంత్రి సీతక్క ఉట్నూర్ మండల కేంద్రంలోని రాంజీ గోండ్ చౌక్ వద్ద ఆదివారం రాత్రి ఆగారు.ఈమేరకు కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ నాయకురాలు ఆత్రం సుగుణక్క మర్యాదపూర్వకంగా కలిసి ఉమ్మడి జిల్లాలోని పలు సమస్యలను వివరి ంచారు.ఉట్నూర్,జైనూర్ ప్రభుత్వ ఆసుపత్రలలో పూర్తిస్థాయిలో వైద్య సిబ్బందిని నియమించి పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని విన్నవిస్తూ మెమొరండం ఇచ్చారు. జైనూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో గత నాలుగు సంవత్సరాల నుంచి ఒకరే వైద్యుడు ఉండడం వల్ల ఐదు మండలాల ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యం అందడం లేదని,వైద్య పరికరాలు ఉన్న ఆపరేటర్స్ లేక ఇక్కడి ప్రజలు చిన్న వైద్యానికి కూడా ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తుందని వివరించారు.సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్కఉట్నూర్,జైనూర్ ఆసుపత్రుల్లో వెంటనే వైద్యులను నియమిస్తామని తెలిపినట్లు సుగుణక్క పేర్కొన్నారు.

# సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలి

## -డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలి

## -కేసముద్రం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య



**అక్షరవిజేత,కేసముద్రం :** సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు నిత్యం అవగాహన కల్పించాలనీ అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య అన్నారు.సోమవారం జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య కేసముద్రం పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి,పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.డయల్ 100 ఫోన్ రాగానే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తూ నివారణా చర్యలు చేపట్టాలని తెలిపారు.సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.5 S అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని తెలియజేసారు. వర్టికల్స్ వారీగా అధికారులు మరియు సిబ్బంది తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలని తెలిపారు.అనంతరం అధికారులు మరియు సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమం లో డిఎస్పీ తిరుపతి రావు,రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్.ఐ మురళీధర్, సిబ్బంది పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శిగా నీలారపు నరేందర్ యాదవ్



**అక్షర విజేత నర్సంపేట/** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నర్సంపేట నియోజకవర్గం ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామానికి చెందిన నీలారపు నరేందర్ యాదవ్ ను వరంగల్ జిల్లా కార్యదర్శి గా నియమిస్తున్నట్లు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నీలారపు నరేందర్ యాదవ్ మాట్లాడుతూ ఈ నా నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులందరికినా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అదే విధంగా జిల్లాలో బీసీ లను బలోపేతం చేసేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్, చెన్నూరి రవి, నర్సంపేట పట్టణ నాయకులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, బేతి భాస్కర్, ఓడపెల్లి రమేష్, ఆవుల పృథ్వీరాజ్, శీరంశెట్టి రాజేందర్, మర్రి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పంట రుణాల చెక్కులను అందజేసిన పిఏసిఎస్ చైర్మన్ బొమ్మ దవనాకర్ గౌడ్



**అక్షర విజేత రాజేంద్రనగర్ :** వివిధ గ్రామాలకు చెందిన రైతులకు పంట రుణాల చెక్కులను పిఏసిఎస్ చైర్మన్ బొమ్మ దవనాకర్ గౌడ్ అందజేశారు.శంషాబాద్ మండల కేంద్రం చిన్న గోల్కొండ పిఏసిఎస్ చైర్మన్ బొమ్మ దవనాకర్ గౌడ్ వివిధ గ్రామాలకు చెందిన రైతులకు 22 మంది రైతులకు గాను సుమారు( 15 లక్షల 85000) రూపాయల పంట రుణాల చెక్కులు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ మంచర్ల మోహన్ రావు, సీఈవో యాదయ్య సిబ్బంది సురేష్, మధుమతి, జగపతి బాబు చెక్కులు తీసుకున్న రైతులలో నవారి అనంతరెడ్డి నవారి శ్రీనివాస్ రెడ్డి, పి పద్మ, కమ్మరి పాండురంగ చారి, పి శంకర్ శ్రీనివాస్ చారి తదితర రైతులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు





**అక్షర విజేత కోరుట్ల ప్రతినిధి** కోరుట్ల పట్టణ 16 వ వార్డు రతాల పంపుకు చెందిన కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్ ఎస్ యూ ఐ జిల్లా అధ్యక్షులు సదుల వినయ్ ఆత్మహత్య చేసుకొని మరణించగా భౌతిక కాయానికి నివాళ్లు అర్పించి సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అనంతరం కోరుట్ల పట్టణ 30వ వార్డు బాలాజీ రోడ్డుకు చెందిన చిలుముల అరుణ ఇటీవల హైదరాబాద్ లో విద్యుత్ షాక్ తో మరణించగా భౌతిక కాయానికి నివాళ్లు అర్పించి వారి కుటుంబ సభ్యులను సోమవారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు గారు వీరి వెంట కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం అన్వర్ గంధం గంగాధర్ నాయకులు బలిజ రాజిరెడ్డి దాసరి రాజశేఖర్ చిట్యాల లక్ష్మీనారాయణ కడకుంట్ల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్టీసీ దుకాణాల అద్దె గడువును పెంచండి

**–రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు లేక ఇచ్చిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.**

**అక్షరవిజేత, రంగారెడ్డి బ్యూరో:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో గల దుకాణాల అద్దె గడువును పొడిగించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరారు. ఆర్టీసీ దుకాణ సముదాయాలలో అద్దెకు ఉంటున్న చిరు వ్యాపారులను దృష్టిలో పెట్టుకొని వారికి గడువును ఇవ్వాలని మంత్రితో కోరగా దానిని పరిశీలించి న్యాయం చేస్తానని ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ కు పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.




# ఆర్టీసీ దుకాణాల అద్దె గడువును పెంచండి

**రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు లేక ఇచ్చిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.**





**అక్షరవిజేత, రంగారెడ్డి బ్యూరో:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో గల దుకాణాల అద్దె గడువును పొడిగించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరారు. ఆర్టీసీ దుకాణ సముదాయాలలో అద్దెకు ఉంటున్న చిరు వ్యాపారులను దృష్టిలో పెట్టుకొని వారికి గడువును ఇవ్వాలని మంత్రితో కోరగా దానిని పరిశీలించి న్యాయం చేస్తానని ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ కు పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు..


# కబ్జాదారుల నుండి ఈదులకుంట చెరువుకాపాడాలని (సిపిఐ, ఎం)కార్యదర్శి శోభన్



**అక్షర విజేత శేరిలింగంపల్లి,** శేరిలింగంపల్లి మాదాపూర్ డివిజన్ ఖానామేట్ సర్వే నెంబర్ 7 లో (సర్కార్ భూమి) 6 ఎకరాల 5 గుంటల భూమి ఉంది, 1954 1955 ఖాస్రా పహాణి నుండి నేటి ధరణి వరకు కూడా రెవిన్యూ రికార్డుల్లో చెరువు, ప్రభుత్వ భూమి అని ఉంది కానీ క్షేత్ర స్థాయిలో చెరువును కబ్జా చేసి మట్టితో పూడ్చారు తమ్మిడి చెరువు నుండి వచ్చే నాలా ఈదుల కుంట లోకి వస్తుంది కానీ కబ్జాదారులు ఈదుల కుంట లోకి నాలా రాకుండా అక్రమంగా మళ్లించారు చెరువులోకి నీళ్లు రాకుండా చేశారు. కానీ వర్షాల వల్ల ఇప్పుడు చెరువు మళ్లి నీటితో నిలిచి ఉంది. ఆక్రమణదారులు ఇక్కడ చెరువు లేదు అని బుకాయిస్తూ నిర్మాణ పనులు చేస్తున్నారు. రెవిన్యూ అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోవటం లేదు. ఈ చెరువు వల్ల హైటెక్ సిటీ, మాదాపూర్ చుట్టుపక్కల భూగర్భ జలాలు పుష్కలంగా ఉండేవి, కానీ కబ్జా వల్ల భూగర్భ జలాలు దెబ్బతింటున్నాయి, వెంటనే స్పందించి చెరువును, విలువైన సర్కారు స్థలాన్ని కాపాడాలని (సిపిఐ )ఎం) శేరిలింగంపల్లి జోన్ కమిటీ సంబంధిత అధికారులను కోరడం జరిగింది

# రైతులను మోసం చేస్తున్న వ్యాపారస్తులు

**–సాయి ధనలక్ష్మి ఫర్టిలైజర్ షాప్ లో అధిక ధరలకు విక్రయాలు**



**అక్షరా విజేత, తాండూరు:** తాండూర్ మండలం గౌతాపూర్ పోలీస్ స్టేషన్ సమీపంలో కొనసాగుతున్న సాయి ధనలక్ష్మి ఫర్టిలైజర్ షాప్ లో అధిక ధరలకు యూరిగా విక్రయాలు 20–20 డిఏపి కొంటేనే యూరియా ఇస్తాం అంటూ తాండూరు మండలం మిట్ట బాస్ పల్లి గ్రామ మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి తో యజమాని పేర్కొన్నాడు సోమవారం మూడు బస్తాల ఏరియాకు 960 రూపాయలు ఫోన్ పే ద్వారా పే చేశాడు ఇందుకు సంబంధించి బిల్లు ఇవ్వాలని పేర్కొన్నాడు ఎందుకు యజమాని నిరాకరించాడు ఎందుకు ఇవ్వాలని ప్రశ్నించడంతో మీ దగ్గర ఎక్కువ తీసుకున్న డబ్బులు ఆఫర్స్ ఇస్తానని చెప్పారు ఈ విషయంపై బాధితుడు రైతు నరేందర్ రెడ్డి వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేశాడు వెంటనే వ్యవసాయ అధికారిని ఏవో రజిత సాయి ధనలక్ష్మి ఫెర్టిలైజర్ షాప్ కి తనిఖీల కోసం వచ్చారు అప్పటికే అక్కడే పలు గ్రామాలకు చెందిన రైతులు యూరియా కోసం వేచి ఉన్నారు రజిత షాప్ లో తనిఖీలు చేసి పలు రిజిస్టర్లు పరిశీలించారు యూరియాకు సంబంధించి ఈ సీజన్లో నేను బ్యాగులు వచ్చాయి ఎన్ని విక్రయించారు అనే సమాచారం సేకరించారు యూరియా అధిక రేటుకు అమ్ముతున్నట్లు రుజువు చూపియ్యాలని మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి తో పేర్కొన్నారు ఫోన్ పే చేశాను ఇంకేమి రోజు కావాలని చెప్పడంతో తనకు అదంతా తెలవదు రాతపూర్వకంగా కంప్లైంట్ రాశి వాళ్లని చెప్పడంతో నేను చెప్తున్నా కదా మేడం ఫోన్ పే చేశానని రాసుకోండి అంటే నాకు అట్లా కాదు రాశి ఇవ్వాలని చెప్పారు దీంతో నరేందర్ రెడ్డి అధిక ధరలకు యూరియా కావాలంటే 20 20 డిఏపి కొంటేనే ఇస్తామని తేల్చి చెప్పారని రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు బాధితుడు నరేందర్ రెడ్డి విలేకరులతో పేర్కొన్నాడు మరోవైపు చెంగోలు గ్రామానికి చెందిన అంజిల్లమ్మ అనే రైతు ఉదయం పూట యూరుగా కావాలని సాయి ధనలక్ష్మి ఫర్టిలైజర్ యజమానికి అడగగా 20 20 డిఏపి కొంటేనే ఇస్తామని చెప్పడంతో ఆమె తాండూర్ లోని అన్ని షాపుల్లో తిరిగి అడగగా అందుబాటులో ఏరియా దొరకకపోవడంతో మళ్లీ గౌతపూర్ లోని సాయంత్రం లక్ష్మి షాప్ కి వచ్చింది ఆమెకు అప్పటికే ఏవో రజిత కల్పించేస్తున్న సమాచారం తెలవకపోవడంతో ఆమె యూరియా కావాలని బిజెపి కొంటేనే ఇస్తామని చెప్పడంతో దిక్కుతోచక కొనేందుకు వచ్చామని విలేకరులతో పేర్కొంది మరికొందరు రైతులు యూరియా ఎక్కడుంది ఏవో అని అడగగా తాండూరులో సింధు డిగ్రీ కాలేజ్ సమీపంలో ఉందని అదేవిధంగా సొసైటీలో కూడా ఉందా అని చెప్పడంతో రైతుల ఎక్కడ తిరిగిన దొరకడం లేదని ఏమో అని అడిగారు ఆమె యూరియా కోసం సంబంధిత అధికారులకు అడిగి తెలుసుకుని యూరియా వస్తుందని వెళ్ళండి అని చెప్పడంతో వెళ్లిపోయారు మరోవైపు సాయి ధనలక్ష్మి లో యూరియా సంబంధించి వివరాలు సేకరించారు రిజిస్టర్లో వచ్చిన వివరాలను నమోదు చేసి 21 రోజులపాటు యూరియా అమ్మ దాన్ని యజమానికి నోటీసులు జారీ చేశారు యూరియా కోసం ఎదురుచూస్తున్న రైతులు ఉన్న యూరియాను కూడా సీజ్ చేస్తే మా వరి పొలాలకు ఎలా వేసుకోవాలి అని పలువురు రైతులు ప్రశ్నించి వెళ్లిపోయారు

# పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్యాయత్నం



**అక్షర్ విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి :** తాహసిల్దార్ కార్యాలయంలో పురుగుమందు తాగి రైతు ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డారు. వివరాల్లోకి వెళ్లితే కొడప్గల్ మండలం వడ్లెం గ్రామానికి చెందిన రైతు అంజయ్య గ్రామ శివారులో 134/3 సర్వే నంబర్ లో గల 3–14 గుంటల భూమి మా అన్నదమ్ముల పేరిట ఉంది.భూమిని తన పేరు మీదకు మార్చాలని ఆరి పందరీకి అప్లికేషన్ చేసుకోగా ఇట్టి భూమి పాస్ బుక్కులో ఉన్నందున 20వేల రూపాయలు ఇస్తే పార్ట్ బి నుంచి తొలగించి పట్టా చేసి పాస్ బుక్కు ఇస్తానని చెప్పి గత ఆరు నెలల నుంచి సదరు రైతును వెంట పెంచుకుంటు కాలం వెళ్లదీస్తున్నాడు. విసుగు చెందిన రైతు 31న ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు. పనులు వదులుకోలేక కార్యాలయాలు చుట్టూ తిరగలేక విరక్తి చెందిన రైతు పెద్దకొడపల్ తాహసిల్దార్ కార్యాలయంలోనే తన వెంట తెచ్చుకున్న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే గమనించిన స్థానికులు రైతును మెరుగైన చికిత్స కోసం బాన్సువాడ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

# కస్తూరి గాంధీ బాలికల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



అక్షర విజేత వర్ధన్నపేట : ఇల్లంద గ్రామం లోని కస్తూరి గాంధీ బాలికల పాఠశాలను, జూనియర్ కళాశాల విద్యార్థినిలు ఎమ్మెల్యే నాగరాజు కు బొకే ఇచ్చి స్వాగతం పలికిన అనంతరం పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు. అనంతరం ఎమ్మెల్యే పాఠశాల ఆవరణం లోకి వెళ్లి వంటశాలను మరియు బాలికలకు పెట్టే బొజ్జనం నాణ్యతను పరిశీలించి బాలికలను అడిగి తెలుసుకోన్న అనంతరం పాఠశాల తరగతి గదులను పరిశీలించగా మౌలిక సదుపాయాలు సరిగా లేక ఇబ్బంది పడుతుండగా సంబంధిత అధికారులతో మాట్లాడి మరమ్మత్తులు చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.. వాటర్ ప్లాంట్, తరగతి గదిలో తలుపులు కిటికీలు సరిగా లేనందున కొంతమంది నాయకులు చిన్న చిన్న మరమ్మత్తులు మేము చేపిస్తామని ముందుకు రావడం జరిగింది.... తరగతి గదిలోకి వెళ్లి బాలికలతో మాట్లాడే పాఠశాల ఉపాధ్యాయులు సరిగా చెప్తున్నారా లేదా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని వారితో మాట్లాడి బాగా చదువుకొని పాఠశాలకు మరియు ఉపాధ్యాయులకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకుని రావాలని వారికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. జూనియర్ కాలేజ్ పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రహరీ గోడ మరియు చిన్న చిన్న సమస్యలు ఉన్నాయని ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థినీలు ఎమ్మెల్యే గారికి తెలియజేయడంతో వారు సంబంధిత అధికారులతో మాట్లాడి సానుకూలంగా స్పందించి త్వరితీగతన పనులు పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, కమ్మగోని ప్రభాకర్ గౌడ్, శ్రీపాద సతీష్, యాదగిరి, మరుపట్ల సాయికుమార్, అక్బర్, కొండేటి బాలకృష్ణ తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా మండల బ్లాక్ గ్రామ స్థాయి నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ఎంపీడీవో, గ్రామ పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అపార్ట్మెంట్ వీధి డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి





అక్షర విజేత, నిజామాబాద్ సిటి : జిల్లా కేంద్రంలోని ఆర్మూర్ రోడ్ లో గల వివి నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని అక్షయ అపార్ట్మెంట్ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగర శివారులోని ముబారక్ నగర్ పరిధిలోగల వివి నగర్ కాలనీలో తమ అక్షయ రెసిడెన్సి గృహ సముదాయము వీధిలోని రోడ్డుమీదుగా తరచుగా మురుగునీరు పారడం వల్ల, ఆ వీధి గుండా నడవడమే చాలా కష్టంగా ఉందని అన్నారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు, అదేవిధంగా పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు చాలా కష్టతరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా తాము ఇబ్బంది పడుతూనే ఉన్నామని అన్నారు. గతంలో ఎన్నోసార్లు అధికారులకు తమ సమస్యను రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 15, 20 రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు తమ అపార్ట్మెంట్ వీధి డ్రైనేజీ సరిగా లేకపోవడంతో వర్షపు నీరు ఎటు వెళ్లలేక చెరువు ప్రాంతంగా మారడంతో అపార్ట్మెంట్ లో నివసిస్తున్న కుటుంబాలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. వర్షం పడితే బయటకు వెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ అపార్ట్మెంట్, వీధి లోని డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరారు

# గూడెం పర్వతాలను పరామర్శించిన చిన్నంబావి మండల బిఆర్ఎస్ నాయకులు



అక్షర విజేత చిన్నంబావి : చిన్నంబావి మండల పరిధిలోని గూడెం గ్రామానికి చెందిన పార్వతాలు గుండె జబ్బుతో అస్వాస్థకు గురై నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న పర్వతాలు. ఈ విషయం తెలుసుకున్న చిన్నంబావి మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేసిరెడ్డి చిన్నా రెడ్డి,కొప్పునూరు గ్రామ మాజీ సర్పంచ్ నంది కౌసల్య రాజేశ్వర్ రెడ్డి,మాజీ సింగల్ విండో డైరెక్టర్ డేగ శేఖర్,కానుగల రాజు,గూడెం గ్రామస్తులైన ఎస్ఎఫ్ఐ నాయకులు అది తండ్రి పార్వతాలును పరమర్శించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు ఆది మరియు కుటుంబ సభ్యులకు మనోధైర్యము కల్పించి గూడెం పర్వతాలు కుటుంబానికి 5000 వేల రూపాయలు హార్థిక సహకారం అందించారు. వనపర్తి జిల్లా ఎస్ఎఫ్ఐ నాయకులు ఆది మాట్లాడుతూ గతంలో కూడా తమ కుటుంబానికి చిన్నంబావి మండల మాజీ జడ్పీటీసీ కేసిరెడ్డి వెంకటరవమ్మ చిన్నారెడ్డి,అర్థికముగా ప్రభుత్వ పరముగా ఆదుకున్నారని ఈ సందర్భముగా కుటుంబ సభ్యులు తెలిపారు. నిమ్స్ హాస్పటల్లో గూడెం పర్వతాలను పరామర్శించిన వారు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పునూరు మాజీ సర్పంచ్ నంది కౌసల్య రాజేశ్వర్ రెడ్డి,కొప్పునూరు గ్రామ మాజీ సింగల్ విండో డైరెక్టర్ డేగ శేఖర్,కానుగల రాజు,సాయిప్రణీత్ గౌడ్,కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# క్రియాశీలక వాలంటీర్లను సన్మానించిన గెడ్డం బుజ్జి



అక్షరవిజేత, పాయకరావుపేట. పాయకరావుపేట జనసేన ప్రధాన కార్యాలయం లో సోమవారం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో వాలంటీర్ల అభినందనలు సభ ఏర్పాటు చేశారు. డిప్యూటీ సీఎం, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు నియోజకవర్గంలో 14500 సభ్యత్వాలు నమోదు చేసారు. రాష్ట్రంలో 15వ స్థానంలో పాయకరావుపేట నియోజకవర్గం నిలిచింది. నియోజకవర్గంలో గెడ్డం చైతన్య 800, నల్లల రత్నాజీ 718 సభ్యత్వాలు నమోదు చేసి సత్తా చాటారు. ఈ కార్యక్రమంలో 100 పైగా సభ్యత్వాలు నమోదు చేసిన వాలంటీర్లు అందరికీ గెడ్డం బుజ్జి శాలువా, మెమోంట్లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గెడ్డం ఆకాష్, నాలుగు మండల అధ్యక్షులు యగదాసు నానాజీ, వెలగా సుధాకర్, పప్పల శివ, సింగంపల్లి శ్రీను, సాపిరెడ్డి జగ్గన్నదొర, ఆచంట దొర, జిల్లా కార్యదర్శి పల్లి దుర్గారావు, పెదిరెడ్డి పద్మ, గీతాల పద్మ, తుమ్మల గణేష్, ప్రసాదుల గణేష్, అరుణ, ఎం. కార్తీక్, శ్యామ్ కిశోర్, బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : నగరంలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ కొవ్వొత్తుల ర్యాలీ ఏర్పాటు చేస్తున్నట్లు, దీనికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొంటారని ఐక్యవేదిక నాయకులు తెలిపారు. ఈ సందర్బంగా అర్బన్ ఎమ్మెల్యే వివిధ సంఘాల నాయకులతో సమావేశామయ్యారు. బాంగ్లాదేశ్ సంఘటనపై స్పందిస్తూ బాంగ్లాదేశ్ లో హిందూ ఆడబిడ్డలపైన, హిందూ దేవాలయాలపైన జరుగుతున్నా మారణకాండకు నిరసనగా వివిధ హిందూ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం 6 గంటలకు నగరంలోని ఆర్ఆర్ చౌరస్తా నుండి గాంధీ చౌరస్తా వరకు కొవ్వొత్తుల నిరసన ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కాబట్టి హిందువుల ఐక్యతను చాటిచెప్పే విదంగా, బంగ్లాదేశ్ హిందువులకు మద్దతుగా నగరంలో ఉన్న హిందువులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ హిందూ సంఘ్ పెద్దలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఆటో డ్రైవర్ కు ఆర్థిక సహాయం అందజేత



అక్షర విజేత, మోర్తాడ్ : బాల్కొండ నియోజకవర్గం మండలంలోని పాలెం గ్రామానికి చెందిన ఆటో రిక్షా కార్మికుడు అబ్దుల్ సలీం గత కొన్ని రోజుల నుండి క్యాన్సర్ గడ్డ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకొని, పాలెం గ్రామ ఆటో యూనియన్ అధ్యక్ష, కార్య వర్గ సభ్యులు, పాలెంఆటో డ్రైవర్లు సమిష్టిగా 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. అతి నిరుపేద కుటుంబానికి చెందిన ఆటోరిక్షా కార్మికులు అబ్దుల్ సలీం ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించేవాడని, ఇటీవల క్యాన్సర్ గడ్డ వ్యాధి బారిన గురి కావడంతో ఇతర రాష్ట్రాలకు వెళ్లి అప్పు సప్పుచేసి చికిత్సలు చేయించినప్పటికీ నయం కావడం లేదని ఆటో డ్రైవర్లు పేర్కొన్నారు. దాతలు ముందుకు వచ్చి పాలెం గ్రామానికి చెందిన ఆటో రిక్షా కార్మికుడు సలీం అబ్దుల్ సలీం కు దాతలు సాయ సహకారాలు అందించి ఆదుకోవాలని పాలెం గ్రామ ఆటో డ్రైవర్ యూనియన్ సంఘం అధ్యక్ష, కార్య వర్గ సభ్యులు, ఆటో డ్రైవర్లు కోరారు.

# విద్యా వాలంటరీ నియామకం పై ఆశలు..

**-పూర్వ వివి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం పాండరి**



అక్షరవిజేత,టేక్మాల్ : ఉపాధ్యాయుల కొరత తో కొట్టుమీట్టాడుతున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యా వాలంటీర్ల నియామకం చేపట్టాలని ఇప్పటికే కొన్ని జిల్లాలలో( నారాయణపేట, వికారాబాద్) అకాడమిక్ ఇన్స్ట్రక్టర్ల పేరుతో విద్యా వాలంటీర్లను నియామకం పై ఆమోదం లభించింది. కావున మన మెదక్ జిల్లాలో కూడా ప్రభుత్వ పాఠశాలలో వెంటనే విద్యా వాలంటరీ నియమించాలని వివి సంఘాల ప్రధాన కార్యదర్శి గడ్డం పాండరీ అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల బదిలీలు, పదోన్నతులతో బడులలో చాలాచోట్ల ఖాళీలు ఏర్పడినచోట వెంటనే విద్యా వాలంటీర్లను నియమించాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేకపోవడం వలన సరియైన బోధన లేదన్నారు. నూతన డీఎస్సీ ద్వారా కొత్త ఉపాధ్యాయులు వచ్చేంతవరకు గతంలో పనిచేసిన విద్యా వాలంటీర్లను జిల్లా కలెక్టర్లకు ప్రతిపాదనలు పంపాలని నిరుద్యోగులు ప్రభుత్వానికి కోరారు. ఈ దిశగా ప్రజాప్రతినిధులు చొరవ గ్రామీణ ప్రాంతంలో పేద విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. విద్యా వాలంటీర్ల నియామకం కోసం ఎప్పటినుంచి ఎదురుచూస్తున్నామని పరిపాలన అధికారి చొరవ తీసుకొని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని గతంలో పనిచేసిన విద్యా వాలంటీర్లకు ప్రాధాన్యత ఇవ్వాలని, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ఎంతోమంది నిరుద్యోగులకు ప్రయోజనం చేకూరుతుంది తెలిపారు.

# 14న నగరం బంద్ కు పిలుపునిచ్చిన హిందూ ఐక్యవేదిక



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈ నెల 14న నగర బంద్ కు పిలుపునిస్తున్నట్లు నాయకులు తెలిపారు. సోమవారం నగరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులతో సమావేశామై బాంగ్లాదేశ్ సంఘటన పై స్పందిస్తూ బాంగ్లాదేశ్ లో హిందూ ఆడబిడ్డలపైన, హిందూ దేవాలయాలపైన జరుగుతున్నా మారనకాండకు నిరసనగా వివిధ హిందూ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం రోజు ఇందూర్ నగర బంద్ కు పిలుపునిస్తూ నగరంలో ఉన్న వివిధ మార్చంట్ సంఘాల నాయకులు స్వచ్చందంగా బంద్ కు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ హిందూ సంఘ్ పెద్దలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన హత్నూర పోలీసులు

### -నంబర్ ప్లేట్ లేకుండా తిరిగితే కఠిన చర్యలు ఎస్సై కె.సుభాష్



**అక్షర విజేత సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ చౌరస్తా లో హత్నూర పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. దౌల్తాబాద్ లోని అంబేడ్కర్ సర్కిల్ వద్ద వాహనాలను తనిఖీలు చేశారు. హత్నూర ఎస్సై కె.సుభాష్ ఆధ్వర్యంలో అనుమానాస్పదంగా కనిపించిన వాహనాలను తనిఖీలు చేశారు. నంబర్ ప్లేట్ లేకుండా తిరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. సోమవారం నాడు దౌల్తాబాద్ మార్కెట్ కావడంతో ప్రజల రాకపోకలకు అంతరాయం కలుగకుండా పలు చర్యలు చేపట్టారు. హత్నూర మండలాన్ని డ్రగ్ రహిత మండలంగా తయారు చెయ్యడమే తమ లక్షమని ఎస్సై కె.సుభాష్ పునరుద్ఘటించారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శేరిలింగంపల్లి

### -అంతర్జాతీయ యువజన దినోత్సవ అవగాహన కార్యక్రమము



**అక్షర విజేత శేరిలింగంపల్లి :** అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని హఫీజ్ పేట డివిజన్ పరిధిలో గల కల్లం అంజిరెడ్డి ఒకేషనల్ జూనియర్ కళాశాల యందు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమము నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ గణేష్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఆచార్య దాసరి మురళీ మనోహర్ (ఆంగ్ల శాఖాధిపతి, హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ) విచ్చేసి యువతను ఉద్దేశించి మాట్లాడుతూ " లియువత అంటేనే ఎనర్జీ. ట్రిగ్గర్ నొక్కిన తరువాత గన్ నుండి దూసుకుపోయే బుల్లెట్ల వంటి వారే యువత. వారి ఆలోచనలు మెరుపు వేగం. చేతలలో చురుకుదనం. తలుచుకుంటే ఏదైనా చేసి చూపించే సత్తా వారి సొంతం. అందుకనే ఐక్యరాజ్యసమితి వారు ఈ యువ శక్తి ఎదుర్కొంటున్న అతి ముఖ్యమైన సమస్యలైన విద్య, ఉపాధి, చట్టపరమైన రక్షణ, సంస్కృతి పట్ల అవగాహన, పౌరసత్వం లాంటి హక్కులపై అవగాహన కల్పించి, వారికి దశ, దిశ నిర్దేశించడానికి 2000వ సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం ఆగస్టు 12 నాడు ఒక ప్రత్యేకమైన నినాదంతో ఐక్యరాజ్యసమితి ఈ అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం ' లిక్లిక్ నుండి పురోగతి వరకులిఅనే నినాదంతో నిర్వహిస్తున్నారు అని అన్నారు. ఏ దేశ ప్రగతి అయినా, అభివృద్ధి అయినా ఎక్కువగా యువతమీదే ఆధారపడి ఉంటుంది అని తెలిపారు. ప్రపంచంలో అత్యధిక యువ జనాభా కలిగిన దేశాలు ఇండియా, చైనా, ఇండోనేషియా, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, పాకిస్థాన్, నైజీరియా, బ్రెజిల్ మరియు బంగ్లాదేశ్ లాంటి దేశాలు. సమాజంలో రోజురోజుకు సాంకేతికతలో అనేక మార్పులు, అభివృద్ధులు చోటుచేసుకుంటున్నాయి. కానీ, ప్రస్తుత యువత ప్రపంచ స్థాయి సాంకేతిక నైపుణ్యాలను అందిపుచ్చుకోవడంలో వెనుకంజలో ఉన్నారు. దీనికి ప్రధాన కారణం కృషి, పట్టుదల, ఏకాగ్రతలు లోపించడమే. యువత శరీరం క్లాస్ రూంలో ఉంటే, మనసు మాత్రం బయట విహరిస్తూ ఉండటంతో వారి లక్ష్య సాధనలో సఫలీకృతులు కాలేక పోతున్నారు. అంతేకాకుండా నేటి యువత ధూమపానానికి, మద్యపానానికి, మాదక ద్రవ్యాల వినియోగానికి ఆకర్షితులై నైతికతను కోల్పోవడం చేత యువశక్తి అంతా నిర్వీర్యం అవుతుంది. భారతదేశం అభివృద్ధి చెందిన దేశాల సరసన ఉండాలంటే యువత సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యాన్ని పెంపొందించుకొని, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవడానికై చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ నిత్య వ్యాయామం, ధ్యానం, ప్రాణాయామం, యోగా వంటి వాటిని పాటిస్తూ, పౌష్టికాహారాన్ని తీసుకుంటూ, ఒక నిర్దిష్ట లక్ష్యం ఏర్పరచుకొని, ఆ లక్ష్య సాధనకై శరీరము మనసు ఏకం చేసి కృషి, పట్టుదలలతో వారు నిర్దేశించికున్న లక్ష్యాలను చేరుకొనుటకై స్వామి వివేకానంద, A.P.J . అబ్దుల్ కలాం, నెల్సన్ మండేలా, అరిస్టాటిల్, విల్లీ స్టార్గెల్, ఫ్రెడరిక్ షిల్లర్, నికోలస్ స్పార్క్స్ లాంటి మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకుని విలువలతో కూడిన గుణాత్మక విద్యను అభ్యసించడంతో పాటు క్రీడలలో పాల్గొనడం ద్వారా మానసిక ఉల్లాసం, దేహ దారుఢ్యం కలిగి, వృత్తి సంబంధిత విషయాలలో కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకొని సమాజములో ఉన్న అవకాశాలను అంది పుచ్చుకొని దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలి అని కోరారు. "యువత ప్రవర్తన జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, మాతృదేశానికి వన్నె తెచ్చే విధంగా ఉండాలి అని కోరారు. నేటి యువత ఇంటర్నెట్, మొబైల్ ఫోన్ మరియు సోషల్ మీడియాకు ఆకర్షితులై సమయాన్ని వృధా చేసుకుంటున్నారు. కావున అవసరమైన మేరకు వాటిని వినియోగించుకొని సమయాన్ని పొదుపుగా వాడుకోవాలి అని సూచన చేశారు. ' లిఇటీవల ముగిసిన ప్యారిస్ ఒలంపిక్స్ లో భారతీయ యువత సత్తా చాటడం చూశాము. అనేక సంవత్సరాల తరువాత భారతీయ యువ క్రికెటర్లు T 20 వరల్డ్ కప్పును సాధించడం మనకు గర్వ కారణం. ఇదే విధంగా భారతీయ యువత ప్రపంచ వ్యాప్తంగా అనేక రంగాలలో విజయం సాధించడం మనకు ఎంతో స్ఫూర్తి దాయకం అన్నారు.

ఈ కార్యక్రమంలో కాలేజీ ఇన్-ఛార్జ్ శ్రీనివాస్, విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ధర్మసాగర్, జిల్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం పట్టివేత



**అక్షర విజేత కొండపాక :** అక్రమంగా రవాణా చేస్తున్న ప్రభుత్వ రేషన్ బియ్యం 50 క్వింటాళ్ల సిద్దిపేట టాస్కోర్స్ కుకునూరుపల్లి గజ్వేల్ పోలీసులు పట్టుకున్నారు.కుకునూరుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్న కిష్టాపూర్ గ్రామ శివారులో తేదీ: 11-08-2024 రాత్రి పది గంటల సమయమున 1 చింతల ఉపేందర్, గ్రామం చిన్న కిష్టాపూర్, 2 తన్నీరు గణేష్, గ్రామం చిన్న కిష్టాపూర్ ఇరువురు వ్యక్తులు కలసి ఆటోలో AP15Y -3277, డీసీఎం వ్యాన్ AP01Y -9431 లో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారంపై టాస్క్ ఫోర్స్ పోలీసులు మరియు కుకునూరు పల్లి పోలీసులు వెళ్లి కలిసి పట్టుకుని అక్రమ రవాణా చేస్తున్న రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. కుకునూరు పల్లి, పోలీసులు కేసు నమోదు చేశారు

# ఘోరప్రమాదం..ఐదుమంది దుర్మరణం .. శోకసంద్రంలో కుటుంబసభ్యులు!!

### -యుగేష్ భౌతికకాయానికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే ఆదిమూలం






**అక్షర విజేత కేవీబీ పురం :** తిరుపతి జిల్లా కేవీబీ పురం మండలం కోవనూరు గ్రామ నివాసి మండల తెలుగుదేశం పార్టీ నేత కిరణ్ యాదవ్ కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గటన గ్రామంలో కుటంబంలో శోకసంద్రలో ముంచేసింది . యుగేష్ భౌతికకాయానికి సోమవారం తమ స్వగ్రామామైన కొవనూరు కు చేరుకొని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నివాళులర్పించారు.

యుగేష్ ఇంజనీరింగ్ విద్యార్థి ,తన తండ్రి, టిడిపి సీనియర్ నేత కిరణ్ యాదవ్, కుటుంబ సభ్యుల రోదనలు చూసి ఎమ్మెల్యే కళ్ళు చమ్మగిల్లాయి,కాసేపటికి ఎమ్మెల్యే తేరుకొని మాట్లాడుతూ ఎంతో భవిష్యత్తు ఉన్న చెట్టంత కొడుకు హఠాత్తుగా మృతి చెందడం కిరణ్ యాదవ్, అతని కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చిందన్నారు.

మృతి చెందిన విద్యార్థి తండ్రి కిరణ్ యాదవ్ కు, కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యాన్ని కల్పించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. యుగేష్ తల్లిదండ్రులను ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ అన్నీ విధాలుగా ఆదుకుంటుందని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్ ,టిడిపి మండల అధ్యక్షులు రామంజులు నాయుడు,కనపర్తి గోపినాథ్ రెడ్డి , మునస్వామి యాదవ్ , కలతురు గోవర్ధన్ యాదవ్ ,టీడిపి నాయకులు కార్యకర్తలు,పెద్దసంఖ్యలో పాల్గొని ప్రగాఢ సంతాపం తెలిపారు

# పట్టణంలోని ఐబీ రోడ్డు డాగ్ బంగ్లాను బూత్ బంగ్లా గా మారిన పట్టించుకోని ప్రభుత్వం

### -డాగ్ బంగ్లాను అతిథి గృహంగా ఆధునీకరించాలి

### -తాండూరు పట్టణ బిజెపి కమిటీ



**అక్షర విజేత, తాండూరు :** తాండూరు పట్టణంలోని ఐబి రోడ్ ల్లో అనాదిగా మారిన పాలకుల అతిథి గృహం పాలకులకు, అధికారులకు పట్టింపు కరువైదంటూ బీజేపీ నేతలు విమర్శించారు. సోమవారం తాండూరు పట్టణంలోని డాగ్ బంగ్లా అనగా బూతు బంగ్లా అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిన అతిథి గృహం ఎన్నో కోట్లు వెచ్చించి ప్రభుత్వ ఖజానా దుబారాగా వ్యర్థం చేస్తూ ఎవ్వరూ పట్టించుకోని అనాధగా మారిన తీరు చూస్తే ప్రభుత్వం దీనిపట్ల ఎంత శ్రద్ధగా ఉన్నది అనేది తెలుస్తుంది కాబట్టి ఇట్టి విషయమై త్వరగా స్పందిచి అతిథి గృహాన్ని ఆధునికరించి అందుబాటులోకి తీసుకు రాగలరని తాండూర్ బిజెపి పట్టణ కమిటీ తరఫున ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుంది. తాండూరు బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం ఆధ్వర్యంలో అతిథి గృహం సందర్శన భాగంగా విచ్చేసిన జిల్లా ఉపాధ్యక్షురాలు ఫ్లోర్ లీడర్ అంతారం లలితక్క, జిల్లా కార్యదర్శి బండారం భద్రేశ్వర్, పట్టణ ఉపాధ్యక్షులు మంతటి రాజు, దోమ కృష్ణ పట్టణ ప్రధాన కార్యదర్శి అంతారం కిరణ్ కుమార్, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, పట్టణ బీజేవైఎం అధ్యక్షులు నరేష్ అదేవిధంగా ప్రభాకర్ రెడ్డి శివ శరణప్ప పాల్గొని త్వరితగతిన అతిథి గృహాన్ని అందుబాటులోకి కావాలని చెప్పేసి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము .

# ఆగస్టు 13న చలో హైదరాబాద్



**అక్షర విజేత వాజేడు :** ములుగు జిల్లా వాజేడు మండలం కేంద్రంలో మహాజన సోషలిస్టు పార్టీ మండల అధ్యక్షులు చెన్నం స్వామి మాదిగ అధ్యక్షతన మండల అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా వైస్ ప్రెసిడెంట్ వావిలాల సాంబశివరావు మాదిగ హాజరై మాట్లాడుతూ సామాజిక ఉద్యమాల సూర్యుడు,అణగారిన వర్గాల ఆశాజ్యోతి, గౌరవనీయులు మందకృష్ణ మాదిగ ఎంఆర్పిఎస్ ఉద్యమ పోరాటం ఫలితం వాళ్ళ ఎస్సీ వర్గీకరణ సాధించాం.30 సంవత్సరాల ఎంఆర్పిఎస్ పోరాట ఉద్యమంలో మాదిగ, ఉపకులాల చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సి వర్గీకరణ సాధించాం.మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్న ఢిల్లీలో సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ గెలుచుకొని 13న ఆగస్టు తేదీన ఢిల్లీ నుండి హైదరాబాద్ ఎయిర్ పోర్టు చేరుకుంటారు.మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్న కు ఘన స్వాగతం పలకడానికి హైదరాబాదుకు ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రం నుండి వాహనాలతో డప్పుల కళాకారులతో వాడ వాడ పల్లె పల్లె నుండి మాదిగలు పెద్ద ఎత్తున వాహనాలతో ములుగు జిల్లా నుండి మండలం నుండి ప్రతి గ్రామం నుండి పెద్ద ఎత్తున వాహనాలతో డప్పు కళాకారులతో విద్యార్థిలతో,మహిళలు కదిలి రావాలని పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంల ఎంఆర్పిఎస్,ఎంఎస్పి సీనియర్ నాయకులు, బలుసు పార్టీ రాజు మాదిగ,చెన్నం సరబాబు, గుద్దేటి జంపన్న ,బలుసు పాటు రామ్మూర్తి,గుగ్గిళ్ళ చిరంజీవి తదిదారులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత నర్సంపేట/ :** ఖానాపురం మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయ నిధి మండలంలో ఉన్నటువంటి అన్ని గ్రామాలకి కలిపి మొత్తం 85 మంది లబ్ధిదారులకు 24,79,000 రూపాయలు చెక్కులును పంపిణీ చేయడం జరిగింది. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశ అనుసారం మేరకు నర్సంపేట మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలగందుల రాజు, బుధరావు పేట గ్రామ పార్టీ అధ్యక్షులు ఎస్ కే లాల్ పాషా రాగంపేట గ్రామ పార్టీ అధ్యక్షులు కావటి రమేశ్ రాగంపేట గ్రామ మాజి ఉప సర్పంచ్ మీసం రవీందర్ మండల నాయకులు,పార్టీ కార్యకర్తలు తదితిధులు పాల్గొన్నారు

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై జిల్లా అధికారులతో కలెక్టర్ శశాంక సమావేశం.



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** ఆగస్ట్ 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక సంబంధిత శాఖాధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్ల పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,, ,కొంగరకలాన్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన ఆవరణలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో వి.ఐ.పిలు,అధికారులు,మీడియా,ఇతరులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు.త్రాగునీరు,పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ముఖ్య అతిధి సందేశం రూపొందించేందుకు ఆయా శాఖలు సాధించిన ప్రగతి నివేదికలు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని అన్నారు.వేడుకలకు వచ్చే అతిథికి పోలీసు గౌరవ వందనంతో పాటు వేడుకలలో పోలీసు బందో బస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు.వేదికను అందంగా అలంకరించాలని ఉద్యాన శాఖ అధికారులకు సూచించారు.విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్ అధికారులకు సూచించారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని డి.ఈ.ఓ.ను ఆదేశించారు. స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.వేడుకల ఏర్పాట్లలో ఎక్కడ ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ప్రతిమా సింగ్, భూపాల్ రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, జిల్లా పరిషత్ సి.ఈ.ఓ. కృష్ణరెడ్డి,జిల్లా అధికారులు , పోలీసు శాఖ అధికారులు, అగ్నిమాపక శాఖ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పట్టణంలో ముమ్మరంగా పోలీసులు వాహన తనిఖీలు

## -తొర్రూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే జగదీష్



**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి :** స్థానిక పట్టణ కేంద్రంలో అన్నారం రోడ్డు చౌరస్తాలో పోలీస్ తనిఖీలు ముమ్మరంగా నిర్వహించడం జరిగింది. సోమవారం ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ జగదీష్ మాట్లాడుతూ, వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపిన, వాహనాలకు రిజిస్ట్రేషన్స్ పేపర్లు వాహనదారులకు లైసెన్సులు లేకుంటే కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు వేగంగా నడిపించిన, డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వాహనం నడిపితే కేసులో జైలుకు పంపించడం జరుగుతుందని, ఆయన తెలిపారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో సోమవారం అంబేద్కర్ చౌరస్తా అన్నారం చౌరస్తా బస్టాండ్ సెంటర్ పాలకేంద్రం సెంటర్లలో తనిఖీలు నిర్వహించి వాహనదారుల రిజిస్ట్రేషన్ పత్రాలను లైసెన్సులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తొర్రూర్ ఎస్సై రాంజీ నాయక్ దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు పెద్ద వంగర ఎస్సై ఉపేందర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికి కరాటే విద్యా చాలా ముఖ్యం..

## -బ్లాక్ బెల్ట్ గోల్డ్ మెడల్ సాధించిన న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ విద్యార్థులు.



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** ప్రతి ఒక్కరు కుంగ్ ఫు, కరాటే కచ్చితంగా నేర్చుకుని ఉండాలని సూచించారు న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ కోచ్, మాస్టర్ బాల్ రాజ్, అహ్మద్ ఖాన్( బ్రూస్ లీ )..కల్వకుర్తి పట్టణంలోని కిరణ్ నాయక్ ఆధ్వర్యంలో చింతల కొండారెడ్డి ఫంక్షన్ హాల్ నందు 2వ జాతీయ స్థాయి ఓపెన్ టు ఆల్ కరాటే ఛాంపియన్షిప్ నిర్వహించారు.ఈ ఛాంపియన్షిప్ లో షాద్ నగర్ పట్టణానికి చెందిన న్యూ పవర్ కుంగ్ అకాడమీ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పోటీలలో బ్లాక్ బెల్ట్ లో ఆర్తి, మొదటి ప్లేస్ గోల్డ్ మెడల్, బ్రౌన్ బెల్ట్ సిద్దు మొదటి ప్లేస్ గోల్డ్ మెడల్, నిఖిత బ్రౌన్,ఎస్య గ్రీన్ బెల్ట్ సాధించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ వారితో పాటుగా బిజెపి రాష్ట్ర నాయకులు జనార్దన్ రెడ్డి కలిసి పాల్గొనడం జరిగింది.అనంతరం మాస్టర్ అహ్మద్ ఖాన్ కు షీల్డ్ తో ఘనంగా సన్మానించారు...

# మండల్ కమిషన్ సిఫార్సులను కచ్చితంగా అమలు చేయాలి

## -బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండల్ డే (బీసీల రాజ్యాంగపరమైన హక్కుల సాధనా)దినోత్సవం

## -బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ డిమాండ్.



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** మండల్ కమిషన్ సిఫార్సులను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్..మండల్ డే (బీసీల రాజ్యాంగపరమైన హక్కుల సాధన దినం)దినోత్సవం సందర్భంగా సోమవారం శేరిలింగంపల్లి రైల్వే స్టేషన్ బ్రిడ్జి దగ్గర తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహం ముందు మండల్ డే (బీసీల రాజ్యాంగపరమైన హక్కుల సాధన దినం)ను బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్,బిసి సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ,,,కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాల నియామకాల్లో 27 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఉద్దేశించిన మండల్ కమిషన్ సిఫార్సులను 1990 ఆగస్టు 7వ తేదీన అప్పటి ప్రధానమంత్రి విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ అమలు చేయాలని నిర్ణయించిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆ రోజును ప్రతి ఏటా మండల్ డే గా దేశవ్యాప్తంగా బిసి సంఘాలు జరుపుకుంటున్నాయని గుర్తు చేశారు.మండల్ కమిషన్ సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం పాక్షికంగా మాత్రమే అమలు చేస్తుందని ఈ సందర్భంగా బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఆరోపించారు.మిగిలిన సిఫార్సులను కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు.మండల్ కమిషన్ చైర్మన్ బిపి మండల్ యాదవ్ ను ఈ సందర్భంగా జిల్లా యాదవ సంఘం నాయకులు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, జె బి సి ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ,సీనియర్ రిపోర్టర్.శేరిలింగంపల్లి యాదవ సంఘం ఉపాధ్యక్షులు అందెల సత్యనారాయణ యాదవ్,రాజు గౌడ్,వెంకటేష్ ముదిరాజ్,వడ్డే సంఘం రాజు,కృష్ణ పద్మశాలి,ఎస్.కె మైకప్,కరీం భాయ్,రాఘవేంద్ర చారి,మరియు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు...



# కౌలస్ గ్రామంలో కాశిగుండం శివాలయంలో సప్త కార్యక్రమంలో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు





**అక్షర విజేత నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం కౌలాస్ గ్రామంలో కాశీగుండం శివాలయంలో గత వారం రోజుల నుండి సప్త కార్యక్రమాలు జరుగుతుండగా.సోమవారం నాడు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆ కార్యక్రమాల్లో పాల్గొని శివాలయంలో ప్రత్యేక పూజలు అదేవిధంగా ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ శ్రావణ సోమవారం నిర్వహించారు.

# డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి, కానిస్టేబుల్ పై జీవితాంతం నిషేధం విధించాలి

## -సస్పెన్షన్ కు గురైన ఇన్స్పెక్టర్ రాంరెడ్డి పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

## -వివరాలు వెల్లడించిన బాధితురాలు సునీత..



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** షాద్ నగర్ పోలీస్ స్టేషన్లో దొంగతనం కేసు ఆరోపణలు ఎదుర్కొంటున్న హరిజన వాడకు చెందిన మల్కాపురం సునీత ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసులపై ఫిర్యాదు చేశారు.ఆదివారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్టు మాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తుల రాంప్రసాద్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చొక్కంపేట ఆంజనేయులు తెలిపారు.ఇటీవల దొంగతనం కేసులో సునితను అదుపులోకి తీసుకొని థర్డ్ డిగ్రీ చేశారని ఆరోపణల నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన విషయం విధితమే. ఇప్పటికే డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్ రెడ్డి తదితర కానిస్టేబుల్ లపై సస్పెన్షన్ వేటును పోలీసు ఉన్నతాధికారులు వేశారు.అయితే ఈ వ్యవహారంలో సంఘటన జరిగిన 20 రోజుల తర్వాత పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వక ఫిర్యాదును సునీత చేశారు.తనను పోలీసులు కొట్టారని ఇన్ని రోజులు చికిత్స పొందుతున్నట్టు ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు..

# బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శిగా నీలారపు నరేందర్ యాదవ్



**అక్షర విజేత నర్సంపేట/** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ నర్సంపేట నియోజకవర్గం ఖానాపూర్ మండలం అశోక్ నగర్ గ్రామానికి చెందిన నీలారపు నరేందర్ యాదవ్ ను వరంగల్ జిల్లా కార్యదర్శి గా నియమిస్తున్నట్లు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నీలారపు నరేందర్ యాదవ్ మాట్లాడుతూ ఈ నా నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులందరికినా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అదే విధంగా జిల్లాలో బీసీ లను బలోపేతం చేసేందుకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్, చెన్నూరి రవి, నర్సంపేట పట్టణ నాయకులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, బేతి భాస్కర్, ఓడపెల్లి రమేష్, ఆవుల పృథ్వీరాజ్, శీరంశెట్టి రాజేందర్, మర్రి క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ నిధుల ద్వారా లబ్ధిదారులకు మోటర్ పంపించిన జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు



**అక్షర విజేత నిజాంసాగర్ :** కామారెడ్డి జిల్లా పిట్లం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ నిధుల ద్వారా లబ్ధిదారులకు బోరు మోటార్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఎస్సీ నిధుల ద్వారా బోరు మోటర్ పంపించడం జరిగింది పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక మండల నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.. అనంతరం మొక్కలు నాటారు.

# అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న మాజీ ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు

**-పార్టీలకతీతంగా తరలివచ్చిన పార్టీలకు ప్రత్యేక కృతజ్ఞతలు**

**-ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినందనీయులు**

**-మోటర్ డ్రైవింగ్ స్కూల్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాచూరి విజయేందర్ రెడ్డి హార్షం.**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** పార్టీలకు,రాజకీయాలకు అతీతంగా మొట్ట మొదటిసారి ఎన్నడూ లేనివిధంగా షాద్ నగర్ పట్టణ అభివృద్ధిలో అందరిని భాగస్వాములను చేస్తూ అందరి గురుతర బాధ్యతను పెంచుతున్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్యతో పాటు స్థానిక మాజీ ఎమ్మెల్యేలు బక్కని నర్సింహులు, చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, భీశ్వ కిష్టయ్య, బిజెపి నేత అందే బాబయ్యకు,మేధావులకు,అన్ని ప్రజాసంఘాల నాయకులతో పాటు తదితర నేతలకు శ్రీదుర్గా మాత మోటార్ డ్రైవింగ్ స్కూల్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాచూరి విజయేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పట్టణ చౌరస్తా సుందరీకరణ అదే విధంగా విస్తరణ పనులు చేపట్టేందుకు ప్రజలందరిని భాగస్వాములను చేస్తూ అభివృద్ధిని ఆకాంక్షిస్తు షాద్ నగర్ రాజకీయ చరిత్రలో ఇప్పటివరకు ఏ ఎమ్మెల్యే చేయని విధంగా అభివృద్ధి చేసి చూపించాలనే పట్టుదలతో పటిష్టమైనటువంటి ఆలోచన విధానంతో భేషజాలలు పక్కనపెట్టి ఆత్మీయంగా అందరినీ పలకరించి అభివృద్ధిలో అందరి సూచన సలహాలను పాటిస్తూ,అభివృద్ధిలో ప్రజలందరూ సహకరించాలని కోరుతు సరికొత్త ఒరవడి సృష్టిస్తున్న మన ఎమ్మెల్యే శంకర్ తో పాటు అభివృద్ధికి సహకరిస్తున్న మాజీ ఎమ్మెల్యేలకు మరొక్కసారి మోటర్ డ్రైవింగ్ స్కూల్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాచూరి విజయేందర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పట్టణ చౌరస్తా సుందరీకరణ జరిగి రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమైతే షాద్ నగర్ పట్టణం అభివృద్ధి పథంలో తొలి అడుగు వేస్తుందని అన్నారు. ఇప్పుడు అందరి భాగస్వామ్యం సహకారం అవసరమవుతుందని అందరూ కలిసికట్టుగా రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చిన నాడే నియోజకవర్గ అభివృద్ధి సైతం సులువుగా, మారుతుందని ప్రజలందరూ కోరుతున్నారనీ వారి కోరిక మేరకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిస్వార్థంగా పనిచేస్తూ సఫలీకృతం అవుతున్నారని,అదేవిధంగా కాంగ్రెస్,బిఆర్ఎస్, టిడిపి,బిజెపి,పార్టీలతో పాటు మిగతా పార్టీలు కూడా ఈ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మిగతా విపక్ష నాయకులతో పాటు బీఆర్ఎస్ పార్టీ షాద్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఎలగనమోని అంజయ్య యాదవ్, మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డితో పాటు పలు శాఖల చైర్మన్లు, బీఆర్ఎస్ నాయకులు అందరూ ఈ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని పట్టణ అభివృద్ధికి సహకరించాలని డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్ అధ్యక్షులు రాచూరి విజయేందర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.పట్టణంలో విస్తరణ పనుల కోసం భవన యజమానులను ఒప్పించి మెప్పించే విధంగా కృషిచేసిన ప్రభుత్వ అధికార యంత్రంగానికి ప్రతి ఒక్క అధికారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని పేర్కొన్నారు.ఈ అభివృద్ధిలో అన్ని పార్టీలను ప్రజాసంఘాలను అందరిని స్వచ్ఛందంగా తాము కూడా ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. రాజకీయ పార్టీలను పక్కనపెట్టి అభివృద్ధి ధ్యేయంగా నియోజకవర్గ ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధికి పట్టం కడుతూ విక్రమార్కుడిలా పనిచేస్తున్న అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరయ్యకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నాను అని పేర్కొన్నారు.అదేవిధంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులతో పాటు,మరియు ప్రజా సంఘాల నాయకులు మేధావులు,భవన యజమానులు,అందరూ ప్రభుత్వానికి అండదండగా నిలవాలని కోరారు...

# సీఎం రిలీఫ్ ఫండ్ కు కృషి చేసినందుకు మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తకు ప్రత్యేక ధన్యవాదములు!!



**అక్షర విజేత ,శివంపేట.:** శివంపేట మండల కేంద్రంలోనిపెద్ద గొట్టుముక్కల గ్రామానికి చెందిన బోయిని లావణ్య అనారోగ్యంతో హాస్పటల్లో ఖర్చయిన అమౌంట్ సీఎం రిలీఫ్ ఫౌండ్ అప్లై చేసుకోగా తాజా మాజీ జడ్పీ చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్ కృషితో తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా సహకారంతో 24000/- రూపాయలు చెక్ మంజూరు కాగా తాజా మాజీ ఎంపీటీసీ సులోచన ధర్మారెడ్డి తాజా మాజీ ఉపసర్పంచ్ నవీన్ చేతుల మీద చెక్ ను అందజేశారు. ఈ కార్యక్రమం లో మాజీ వార్డు సభ్యులు పోచయ్య మరియు కిష్టారెడ్డి ,బొడ్డు మల్లేశం , నాగరాజు సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో వీధి శునకాల వీరంగం

**-పట్టించుకోని మున్సిపల్ అధికారులు**

**-శునకాల కాటుకు బలి అవుతున్న స్థానిక ప్రజలు**

**-ప్రాణాలు పోతే తప్ప పరిష్కారం చూపించరా అంటూ స్థానికులు ఆవేదన**

**-మున్సిపల్ అధికారులకు పలుమార్లు ప్రజలు చెప్పిన పట్టించుకోని తీరు**

**-ఈ అంశంపై జిల్లా కలెక్టర్ స్పందించాలంటున్న ప్రజలు**



**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి :** పట్టణ కేంద్రంలో వీధి శునకాల వీరంగంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. కానీ స్థానిక మున్సిపల్ అధికారులు మాత్రం చీమకుట్టనట్టు వ్యవహరించడం గమనర్హం. పట్టణంలో రాత్రి వేళలో బయటికి వెళ్లాలంటే, పెద్దలు పిల్లలు వీధి శునకాల, దాడికి గురికాక తప్పడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తొర్రూర్ మున్సిపాలిటీ కేంద్రంలో పలు వార్డులలో వీధి శనకాలు రాత్రింబగులు గుంపులు గుంపులుగా తిరుగుతున్న, అధికారులు మాత్రం వాటిపై ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం చర్చనీయాంశంగా మారింది. గత ప్రభుత్వం అనిమల్ బర్త్ కంట్రోల్ క్లినిక్ ను అంగడి ప్రాంతంలో నిర్మించి వీధి శనకాలను కుటుంబాన్నియంత్రణ ఆపరేషన్ చేసి వాటిని కంట్రోల్ చేయాలని, క్లినిక్ ను ఏర్పాటు చేస్తే, ప్రస్తుతం మున్సిపల్ అధికారులు మాత్రం, ఆ సెంటర్ నే మూసివేసి, శునకాలపై ఎలాంటి చర్యలు చేపట్టకుండా, ఉండడం విశేషం. స్థానిక వీధుల్లో వీధి శనకాలు, విచ్చలవిడిగా, తిరుగుతున్న అటు వార్డ్ ఆఫీసర్లు గాని ఇటు కమిషనర్ గాని, కౌన్సిలర్ గాని ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం" కంచ చేను మేస్తే కాపు ఎవరు అన్న చందంగా" వ్యవహరించడం చర్చనీ అంశంగా మారింది. ఈ వీధి శునకాల అంశాన్ని అధికారులకు ప్రజలు పలు మార్లు విన్నవించిన, పట్టించుకోకపోవడంతో, పట్టణ ప్రజలు వీధి శునకాలతో దినదిన గండంగా జీవించే పరిస్థితులు నెలకొన్నాయి. శునకాల దాడిలో ప్రాణాలు పోతే తప్ప పరిష్కారం చూపించరా అంటూ మున్సిపల్ అధికారులను స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ స్పందించి తొర్రూర్ మున్సిపల్ అధికారుల తీరుపై విచారణ చేపట్టి వారిపై చర్యలు తీసుకొని, వీధి చినకాల భారీ నుండి స్థానికులను కాపాడాలని కోరుతున్నారు.

# బీజేవైఎం ఆద్వర్యంలో తిరంగా ర్యాలీ..

**-ప్రతీ పౌరుడు తమ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలి**



**అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి :** 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బీజేపీ జాతీయ పార్టీ పిలుపు మేరకు ఈనెల 12నుండి15 వరకు హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా సోమవారం రోజున తొర్రూరు పట్టణంలో బీజేవైఎం తొర్రూరు అర్బన్ అధ్యక్షుడు శీలం శ్రీనాథ్ ఆద్వర్యంలో 500మందితో తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది.స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి వివేకానంద సెంటర్ వరకు జాతీయ జెండాలు చేతబూని భారత్ మాతాకీ జై, వందేమాతరం అంటూ భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా బీజేవైఎం మానుకోట జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ గారు ధేశ ప్రజల హృదయాలలో దేశభక్తిని మరోసారి తట్టిలేపుతూ హర్ ఘర్ తిరంగా అభియాన్ ద్వారా ప్రతీ పౌరుడు తమ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని పిలుపునిచ్చారు అని,దీనిలో భాగంగానే సోమవారం రోజు దేశవ్యాప్తంగా యువ మోర్చా కార్యకర్తలు లక్షలాదిగా తరలి వచ్చి పెద్ద ఎత్తున తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.భరతమాత దాస్య శృంఖలాలను తెంచడం కోసం అనేక మంది ధేశ భక్తులు తమ ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించారని వారి త్యాగాలను స్మరించుకుంటూ, రాబోయే తరాలకు నాటి స్వాతంత్ర్య సమర యోధుల పోరాటం,వీర యోధుల చరిత్ర ను తెలియజేసి వారిలో ఈధేశం, సంస్కృతి పట్ల,ధర్మం పట్ల గౌరవం పెంపొందించే విధంగా ఈ తిరంగా ర్యాలీలు చేపట్టామని తెలిపారు.ప్రతీ ఒక్కరూ తమ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి తమ ధేశ భక్తిని చాటుకోవాలని తెలిపారు.ఈర్యాలీలో బీజేవైఎం కాలేజీ అవుట్ రీచ్ జిల్లా కన్వీనర్ నూకల నవీన్, మీడియా కో కన్వీనర్ చెన్నబోయిన రాజు,బీజేపీ,రాష్ట్ర, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు, మరియు వివిధ మోర్చాల బాధ్యులు, బూత్ కమిటీ అధ్యక్షులు పల్లె కుమార్,అలిసేరి రవిబాబు, కస్తూరి పులేందర్, పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య,గట్టు రాంబాబు,గట్ల భరత్, జలగం రవి,గంధం రాజు, నడిగడ్డ సందీప్, విష్ణు ,సిహచ్.విజయ్ కుమార్, కుమ్మరికుంట్ల శివ,తాటి జగదీష్,సిద్దు,భూక్యా నాగేష్,బబ్లూ, సతీష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన సమగ్ర శిక్షా ఉద్యోగులకు నివాళులు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగులు మరణించిన వారికి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు యాదగిరి, ప్రధాన కార్యదర్శి సౌజన్యలు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత లేనందున, తక్కువ వేతనాలతో పాటు పని తీవ్రత పెరగడం, పెరిగిన నిత్యావసర ధరలతో కుటుంబ పోషణ భారాన్ని మోయలేక నిరాశ, నిస్పృహాలకు లోనై గుండెపోటుతో మరణించిన వారికి నివాళ్ళర్పించారు. గడిచిన నెల రోజుల్లో ఖమ్మం జిల్లా దాసు, రంగారెడ్డి జిల్లా ప్రసాద్, నారాయణ పేట జిల్లా వెంకట్రాములు, ఆదిలాబాద్ జిల్లా- మమత గారు, గుండెపోటుతో మరణించారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ క్రమబద్ధీకరణ చేయాలి, తటోమే బేసిక్ పే (మినిమం టైం స్కేల్స్) అమలు చేయాలి, ఆరోగ్య భీమా 5 లక్షలు, జీవిత భీమా 10లక్షలు, ఉద్యోగ విరమణ చేసిన వారికి 10 లక్షల ప్రయోజనం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మానవతా ధక్పథంతో సమస్యలు పరిష్కరించని యెడల దశల వారిగా నిరసనలు తెలిపి సమ్మెకు పిలుపునిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అప్సర్ తదితరులున్నారు.




Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com